

సంబురాల కిల'ఖిలా'

స్వాతంత్య్ర దిన సంబరాలకు గోల్కొండ ఖిలా ముస్తాబవుతోంది. భద్రతా దళాల తనిఖీలు, పోలీసుల కవాతులు, విద్యార్థుల ప్రదర్శనలతో కోట ఆవరణ సరికొత్త జోష్‌ను సంతరించుకుంటోంది.

ఈనాడు హైదరాబాద్

HMDA

శుక్రవారం 11 ఆగస్టు 2017 | 24 పేజీలు



ప్రజల నెత్తిన నీళ్ల బాంబు

- ట్యాంకరు ధర రూ.200-రూ.350 పెంపు
- అపార్ట్‌మెంట్ వాసులకు ఇక చుక్కలే
- వచ్చే నెల నుంచి కొత్త ధరలు వర్తింపు



ఈనాడు, హైదరాబాద్

నగరంలో లక్షలాది మంది జీవితాలతో జలమండలి అధికారుల చెలగాటం ఆడుతున్నారు. ఇప్పటికే అనేక వినియోగ వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై భారీగా నీటి భారాన్ని మోపారు. నీటి ట్యాంకర్ల వ్యాపారుల ఒత్తిడికి జలమండలి అధికారులు తలొగ్గారు. అయిదు వేలు, పది వేల లీటర్ల ట్యాంకర్లపై ఒకేసారి రూ. 200 నుంచి రూ. 350 వరకు ధరలు పెంచుతున్నట్లు జలమండలి గురువారం ప్రకటించింది. పెంచిన ధరలు సెప్టెంబరు 1 నుంచి అమల్లోకి వస్తాయి. ఇంటి ...మిగతా 2లో

పెంపు ఇలా...

(సామర్థ్యం లీటర్లలో, ధరలు రూ.ల్లో)

కేటగిరి	సామర్థ్యం	పాత ధర	కొత్త ధర
గృహ	5 వేలు	400	600
	10 వేలు	800	1150
వాణిజ్య	5 వేలు	700	900
	10 వేలు	1400	1750
	20 వేలు	2800	3500

నగరవాసులపై భారీగా భారం

నగరమంటేనే అపార్ట్‌మెంట్ల సంస్కృతి. ప్రధాన నగరంతోపాటు చుట్టూ లక్షకు పైగా అపార్ట్‌మెంట్లు ఉన్నాయి. గేటెడ్ కమ్యూనిటీలూ ఎక్కువే. ఒక్కో స్థాయి అపార్ట్‌మెంట్‌లో సగటున 8 నుంచి 25 వరకు ఫ్లాట్లు ఉంటాయి. కుటుంబాలు ఎక్కువ కావడంతో జలమండలి సరఫరా చేసే నీళ్లు సరిపోవు. ప్రత్యామ్నాయంగా భూగర్భ జలాలతోపాటు అదనంగా ట్యాంకర్లను తెప్పించుకోవడం సాధారణం. వేసవిలో ఈ అవసరాలు మరీ ఎక్కువగా ఉంటాయి. కేవలం నీళ్ల కోసం రూ. లక్షల్లో వెచ్చించే అపార్ట్‌మెంట్లు ఎన్నో. ధరల పెంపుతో ఇక ఇలాంటి అపార్ట్‌మెంట్లవాసులు ట్యాంకర్లు తెప్పించుకోవాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాల్సిందే.



మనసు దోచిన మన్నారా

ముద్దుగుమ్మల అందాల ప్రదర్శనకు బంజారాహిల్స్ రోడ్డు నం.1లోని జీవీకే మాల్ కాంప్లెక్స్ వేదికైంది. సినీ నటి మన్నారా చోప్రా సహా పలువురు సుందరాంగులు సందడి చేశారు. ఓ నూతన వస్త్ర దుకాణం ప్రారంభించి దుస్తులను ప్రదర్శించి చూపారు.



బల్దియాలో రాజకీయ 'టెండరు'!

- అధికారులపై పాలకమండలి కీలక నేత ఒత్తిడి
- ఓ సంస్థకు రూ.కోట్ల పనులు కట్టబెట్టాలనే..
- గడువుకు గంటన్నర ముందు నిబంధనల మార్పు



ఈనాడు, హైదరాబాద్

బల్దియా రవాణా విభాగం టెండర్లలో రాజకీయ జోక్యం తారస్థాయికి చేరింది. .. తమవాళ్లకే పనులు దక్కాలనే ఉద్దేశంతో పాలకమండలి కీలకనేత ఒకరు చక్రం తిప్పుతున్నారు. ఆయన ఒత్తిడితో అధికార యంత్రాంగం గడువు ముగిసే సమయానికి గంటన్నర ముందు టెండరు నిబంధనలను మార్చింది. సరైన పత్రాలు లేకపోయినా పైనుంచి వచ్చిన ఒత్తిడితో అధికార యంత్రాంగం దరఖాస్తులు స్వీకరించింది. వేగంగా పరిశీలన పూర్తిచేసి అనుకున్న సంస్థలకు ఎక్కువ పనులు అప్పగించేలా అధికారులు పావులు కదుపుతున్నారు.

జీహెచ్ఎంసీలో అతిపెద్ద విభాగం ఏదైనా ఉందంటే.. అది పారిశుద్ధ్య విభాగమే. సుమారు 22వేల మంది కార్మికులు, 3వేల మంది వరకు డ్రైవర్లు, ఇతరత్రా సిబ్బంది ఇందులో పని చేస్తుంటారు. వాళ్లకి అవసరమైన రవాణా ఏర్పాట్లతోపాటు నగరంలో ఉత్పత్తయ్యే మున్సిపల్ ...మిగతా 2లో

బల్దియాలో రాజకీయ 'టెండరు'!

(మొదటి పేజీ తరువాయి) వ్యర్థాలు, ఇతర సామగ్రి తరలింపు, రవాణా కోసం వేలాది వాహనాలు నిత్యం విధుల్లో పాల్గొంటాయి. ఏటా సుమారు రూ.300 కోట్ల మేర వెచ్చిస్తారు. ఇందులో పారిశుద్ధ్య పనుల కోసం అధిక వాటా ఉండగా, తర్వాత కార్మికుల జీతాల వ్యయం ఉంటుంది. ఈ జీతాల చెల్లింపు ప్రైవేటు ఏజెన్సీ ద్వారా జరుగుతుంది. ఆ పనులు తాను ఎంపిక చేసిన సంస్థలకు దక్కాలనే ఉద్దేశంతో పాలకమండలి నేత అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు ఆరోపణలొస్తున్నాయి. బల్దియా జూన్ 14, 2017న 28 ప్యాకేజీలకు టెండర్లు పిలిచింది. మొత్తం 2,514 మంది డ్రైవర్లకు నెలకు రూ.2కోట్లకుపైగా జీతాలు చెల్లించే ఈ పనులను అడ్డదారిలో దక్కించుకునేందుకు పలు సంస్థలు ప్రయత్నించాయి. అందుకు సంబంధించిన ఆధారాలతో జులై 25న 'ఈనాడు' కథనం ప్రచురించడంతో ప్రక్రియ రద్దయింది.

ఇక్కడే నిబంధనలకు తూట్లు.. రద్దు చేసిన టెండర్లను ఆగస్టు ఒకటిన జీహెచ్ఎంసీ తిరిగి ఆహ్వానించింది. ఆ నోటిఫికేషన్ ప్రకారం ఆగస్టు 5 మధ్యాహ్నం 3గంటలు తుది గడువు. ఒక్కో సంస్థ రెండు ప్యాకేజీలకే టెండర్లు వేయాలి. కొత్త నోటిఫికేషన్ నెంబరుతో దరఖాస్తు రుసుము, ఇతరత్రా డీడీ రూపంలో చెల్లించాలి. పాలకమండలి నేత సూచన మేరకు రవాణా విభాగంలోకి ముఖ్య అధికారి ఆగస్టు 5 మధ్యాహ్నం 1.30గంటలకు టెండరు నిబంధనలను మార్చారు. కొత్త నిబంధనల ప్రకారం ఒక్కో సంస్థ 5 ప్యాకేజీలకు టెండర్లు వేయవచ్చు. ఈ 1.30గంటల వ్యవధిలో బ్యాంకుకు వెళ్లి డీడీ, చలాన్లు తీయడం, వాటిని దరఖాస్తుకు జతచేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం అసాధ్యం. ఈ గడువులోనే ఆరు సంస్థలు ఐదుకుపైగా ప్యాకేజీలకు టెండర్లు వేయడం గమనార్హం. అయితే మార్చిన టెండరు నిబంధనలు స్థాయి సంఘం తీర్మానం మేరకు అని సంబంధిత కార్యనిర్వాహక ఇంజినీరు వెబ్‌సైట్‌లో వివరణ ఇచ్చారు. రెండు ప్యాకేజీల నిబంధనను ఐదు ప్యాకేజీలకు పెంచాలనే ప్రతిపాదన స్థాయి సంఘం సమావేశాల్లో చర్చకే రాలేదు. ఇది పాత నిర్ణయమే.

ప్రజల నెత్తిన నీళ్ల బాంబు

(మొదటి పేజీ తరువాయి) అవసరాల కోసం 5 వేల లీటర్ల నీటి ట్యాంకర్ తెప్పించుకోవాలంటే రూ.600 చెల్లించాలి. ప్రస్తుతం ఈ ధర రూ.400. ఒకేసారి రూ.200 పెంచడంతో సామాన్యులపై ఎక్కువ భారం పడనుంది. వాణిజ్య అవసరాల కోసం ట్యాంకర్‌పై రూ.350 వరకు పెంచారు. హోటళ్లు, ఫంక్షన్ హాళ్లపై ఇది అత్యంత భారం కానుంది. 2011 సంవత్సరం తర్వాత ఈ ధరలు పెంచక పోవడంతోపాటు ఇంధన ధరలు, డ్రైవర్ల వేతనాలు, నిర్వహణ భారంతో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని అధికారులు చెబుతున్నాయి. అయితే ఈ భారీ పెంపును పరిశీలిస్తే పరోక్షంగా కొంతమంది ట్యాంకర్ల యజమానుల ఒత్తిళ్లకు తలొగ్గారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నారు. ఈ ధరలను మరోసారి సమీక్షించాలనే డిమాండ్ నగరవాసుల నుంచి వినవస్తోంది. ● పెంచిన ధరలతో అపార్ట్‌మెంట్‌వాసులు, గేటెడ్ కమ్యూనిటీల్లో ఉండే వారి జేబుకు చిల్లు పడనుంది. అయిదు వేల లీటర్ల ట్యాంకర్లను నెలకు 50 వరకు తెప్పించుకునే అపార్ట్‌మెంట్‌వాసులకు ఏకంగా రూ.10 వేల అదనపు భారం పడుతుంది. ఏడాదికి ఈ భారం రూ.1.2 లక్షలు పైనే. ● చిన్నపెద్ద కలిపితే నగరంలో వేల సంఖ్యలో వాణిజ్య సముదాయాలు, హోటళ్లు ఉన్నాయి. వివిధ హోటళ్లు, వ్యాపార సంస్థలు ఎక్కువగా వాణిజ్య ట్యాంకర్లపై ఆధార పడుతుంటారు. క్యాన్ నెంబర్లు లేని గృహ వినియోగదారులకూ వాణిజ్య కేటగిరిలోనే ట్యాంకర్లను సరఫరా చేస్తుంటారు. ఇలాంటి వారిపై భారీగా భారం పడుతుంది. ఏదైనా హోటల్ లేదా వ్యాపార సంస్థ పది వేల లీటర్ల సామర్థ్యం ఉన్న ట్యాంకర్లను నెలకు 50 వరకు తెప్పించుకుంటే ఒకేసారి రూ.17,500 వరకు అదనంగా చెల్లించాలి. ఈ భారం ఏటా రూ.2.10 లక్షలు. అంతిమంగా ఈ భారం వినియోగదారుల నెత్తిన పడనుంది.

వేల సంఖ్యలో ట్రిప్పులు... నగరంలో ప్రస్తుతం 900 వరకు ట్యాంకర్లు తిరుగుతున్నాయి. ఇందులో 200 టాంకర్లను ఉచితం కోసం వాడుతున్నారు. మిగతా వాటి ద్వారా గృహ, వాణిజ్య అవసరాల కోసం నీటిని విక్రయిస్తున్నారు. ఒక్కో ట్యాంకర్‌పై వచ్చే ఆదాయంలో మూడొంతులు ట్యాంకర్ యజమానికి, ఒకవంతు జలమండలికు పోతుంది. ఒక్కో ట్యాంకర్ సగటున 8-9 ట్రిప్పులు వరకు తిరుగుతుంది. రోజుకు 7,200 చొప్పున నెలకు 2.16 లక్షల ట్రిప్పులు తిరుగుతుంటాయి. ఈ విధానంలో పలు ప్రాథమిక సమస్యలను పట్టించుకోకుండా భారీగా ధరలు పెంచడం ఎంతవరకు సమంజసమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

'సిట్' ఘోర వైఫల్యం

● టాస్క్‌ఫోర్స్ కార్యాలయం విధ్వంసం కేసులో తూతూమంత్రంగా పరిశోధన

● వరుసగా రెండో కేసులోనూ ఎదురుదెబ్బ



తీర్పు సందర్భంగా గురువారం నాంపల్లి కోర్టు వద్దకు వచ్చిన నిందితుల తరపు బంధువులు

ఈనాడు, హైదరాబాద్

మానవ బాంబుతో తొలిసారిగా నగరంలో ఉగ్రదాడికి పాల్పడ్డ నిందితులకు శిక్షపడేలా సాక్ష్యాధారాలను సమర్పించడంలో హైదరాబాద్ పోలీస్ శాఖ ఘోరంగా విఫలమైంది. యాభైరోజుల వ్యవధిలో వరుసగా ఇది రెండో దెబ్బ. ఎమ్మెల్యే అక్బరుద్దీన్‌పై హత్యాయత్నం కేసులో ప్రధాన నిందితుడు మహ్మద్ పహిల్వాన్ నిర్దోషిగా బయటకు రాగా... టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో విధ్వంసం సృష్టించిన కేసులో పది మందిపై అభియోగాలను కోర్టు కొట్టేసింది. ఘటనాస్థలంలో మృతి చెందిన ఉగ్రవాది డాలి, వేర్వేరుచోట్ల ఎన్‌కౌంటర్‌లో మరణించిన ప్రధాన నిందితులు గులాం యాజ్దాని, షాహెద్ బిలాల్‌లను మినహాయించి పది మంది నిందితులపై పోలీసులు మోపిన అభియోగాలు న్యాయస్థానంలో తేలిపోయాయి. నిందితులుగా భావించిన వారు నిర్దోషులంటూ గురువారం తుది తీర్పు ప్రకటించింది. దీనిపై హైకోర్టులో అప్పీల్ చేస్తామంటూ పోలీస్ ఉన్నతాధికారులు ప్రకటించినా అక్కడ మరిన్ని బలమైన సాక్ష్యాధారాలను సమర్పించి, నాంపల్లి కోర్టు ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా వాదనలను రూపొందించుకుంటే తప్ప నిందితులు దోషులుగా మారే అవకాశాల్లేవు.

వ్యతిరేకంగా మారిన సాక్షులు

టాస్క్‌ఫోర్స్ కార్యాలయం కేసులో నిందితులపై అభియోగాలను కొట్టేయడంలో ప్రధాన కారణం సాక్షులు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పడమే. తాము నిందితులను చూడలేదని, ఎవరో తెలీదని విచారణ సందర్భంగా 14 మంది సాక్షులు న్యాయమూర్తి ఎదుట సాక్ష్యమిచ్చారు. వాస్తవానికి టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో బాంబులతో విధ్వంసం సృష్టించిన ఘటనపై 'సిట్' అధికారులు తొలుత 20 మందిని నిందితులుగా గుర్తించారు. వీరిని పట్టుకుని అరెస్ట్ చేసే క్రమంలో ప్రధాన నిందితుడు, మరో ఇద్దరు నిందితులు వేర్వేరు చోట్ల ఎన్‌కౌంటర్లలో హతమయ్యారు. అనంతరం 17 మందిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా.. ఇందులో ఏడుగురిపై మోపిన అభియోగాలను కోర్టు కొట్టేసింది.

విధ్వంసం సృష్టించేందుకు ముందు బంగ్లాదేశ్ నుంచి డాలీని రప్పించడం, బాంబును తయారు చేయడం వంటి పనులను ఉగ్రవాదులు రహస్యంగా చేశారు. ఇందుకు బీదర్‌ను కేంద్రంగా మార్చుకున్నారు. మూడు నెలల పాటు బీదర్‌లోనే తాత్కాలికంగా నివాసమున్నారు. నాలుగైదు రోజులకోమారు హైదరాబాద్‌కు వచ్చి బాంబులు పేల్చేందుకు అనుకూలమైన ప్రాంతాలను గుర్తించారు. గులాం యాజ్దాని, అతడి అనుచరులతో నిరంతరం సంప్రదింపులు నిర్వహించారు. వీటన్నింటినీ 'సిట్' అధికారులు కోర్టు దృష్టికి తెచ్చినా సాక్షులు ఎదురు తిరగడంతో పోలీస్ పరిశోధనలో పసలేదని తేలిపోయింది. ఈ తీర్పును స్వాగతిస్తున్నామని న్యాయవాది మహ్మద్ అబ్దుల్ అజీమ్ అన్నారు. తమకు న్యాయం జరిగింది నిర్దోషిగా బయటపడ్డ జావిద్ సోదరుడు హాజీ పేర్కొన్నారు.

పదేళ్ల జీవితం తిరిగిస్తారా?

– ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ

బాంబులతో విధ్వంసం సృష్టించేందుకు కుట్ర పన్నారంటూ పోలీసులు కేసులు నమోదు చేశారు. పదేళ్ల క్రితం అరెస్ట్ చేసి జైలుకు పంపించారు. వారిపై కేసులను న్యాయస్థానం కొట్టేసింది. ఈ పదేళ్ల జీవితం ఎప్పుడిస్తారు? పోలీసులు నిందితులుగా పేర్కొన్న వారి తరపున వాదించిన న్యాయవాదులకు అభినందనలు. ఇందుకు బాధ్యులైన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలి.

దర్యాప్తులో తడబాట్లు

బేగంపేటలోని టాస్క్‌ఫోర్స్ కార్యాలయాన్ని పేల్చేందుకు 'హుజీ' ఉగ్రవాద సంస్థ పన్నెండేళ్ల క్రితం పక్కా పథకాన్ని రూపొందించింది. కర్ణాటకలోని బీదర్, మూసారంబాగ్‌లోని గులాంయాజ్దాని, పాతబస్తీకి చెందిన షాహెద్‌బిలాల్‌ల ద్వారా పథకాన్ని అమలు చేసేందుకు హుజీ ఉగ్రవాదులు బంగ్లాదేశ్ నుంచి అప్పట్లో ఇక్కడికి వచ్చారు. దసరా సందర్భంగా టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో విధ్వంసం సృష్టించాలని నిర్ణయించారు. అక్టోబరు 12, 2005న మానవబాంబు డాలీని టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలోకి తీసుకెళ్లిన కలీమ్, బాంబును తయారు చేసిన జాహెద్ సహా మిగిలిన ఎనిమిది మంది నిందితులకు శిక్ష పడాలన్న లక్ష్యంతో ఈ కేసును 'సిట్'కు బదిలీ చేశారు. కొద్ది నెలలకే నిందితులను పట్టుకుని అరెస్ట్ చేసిన 'సిట్' అధికారులు న్యాయస్థానంలో అభియోగపత్రాలను సమర్పించడంతో ఆలస్యం చేశారు. ఎట్టకేలకు 2010లో నాంపల్లి కోర్టులో పత్రాలను సమర్పించారు. 'సిట్' అధికారులకు తరచూ బదిలీలు కావడంతో ఈ కేసుకు సంబధించి విచారణ సందర్భంగా పలు సందర్భాల్లో తడబడ్డారు. కీలక నిందితులు గులాం యాజ్దాని, షాహెద్ బిలాల్‌కు కేసులో అరెస్ట్ చేసిన వారికి మధ్య ఉన్న సంబంధాలను నిరూపించడంలోనూ విఫలమయ్యారు. ఏడాది తర్వాత నిందితులపై చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని అదనంగా అభియోగాలు మోపారు. వీటిని సవాలు చేస్తూ... నిందితులు హైకోర్టును ఆశ్రయించగా విచారణ ప్రక్రియ ఏడాదిపాటు తాత్కాలికంగా నిలిచిపోయింది. దర్యాప్తు అధికారి ఏసీపీ దివాకర్ విదేశీ పర్యటనకు వెళ్లడంతో మరో ఏడాది ఆలస్యమైంది.

నాంపల్లి కోర్టు వద్ద పోలీసుల భారీ బందోబస్తు

అబిడ్స్, న్యూస్‌టుడే: నాంపల్లి క్రిమినల్ కోర్టు వద్ద ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం వరకు క్షణక్షణం ఉత్కంఠ పరిస్థితి కొనసాగింది. 12 సంవత్సరాల కిందట నగరంలోని టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై జరిగిన ఆత్మాహుతి దాడి కేసు తుది తీర్పు నేపథ్యంలో గురువారం కోర్టు లోపల, బయట పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. మధ్యాహ్నం పన్నెండు గంటలకల్లా తీర్పు రావడంతో నిర్దోషులుగా బయటపడిన వారి కుటుంబ సభ్యుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఉదయం పది గంటల నుంచే ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న నిందితుల కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద సంఖ్యలో ఇక్కడికి చేరుకోవడం కనిపించింది. ఉదయం 11.20గంటలకు ప్రత్యేక ఎస్కార్ట్ వాహనంలో నిందితులను నాంపల్లి క్రిమినల్ కోర్టుకు తీసుకువచ్చారు. అనంతరం మధ్యాహ్నం పన్నెండు గంటలకు ఈ కేసును కొట్టివేసినట్లు సమాచారం తెలియడంతో వారి కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కోర్టు బయట కోలాహలం కనిపించింది. పన్నెండేళ్ల తర్వాత స్వేచ్ఛా జీవనంలోకి అడుగుపెడుతున్నారన్న ఆనందం వారి కుటుంబీకుల్లో వ్యక్తమైంది. భగవంతుడు తమ వెంటనే ఉన్నాడని, న్యాయం చేకూరిందని వ్యాఖ్యానించారు. కోర్టు తుది తీర్పు నేపథ్యంలో నాంపల్లి పోలీసులు క్రిమినల్ కోర్టువద్ద భారీ బందోబస్తు చేపట్టారు. మధ్యమండలంలోని పలు పోలీస్‌స్టేషన్లకు చెందిన అధికారులు, సిబ్బందిని రప్పించి ప్రత్యేకంగా బందోబస్తు చర్యలు చేపట్టారు. అనుమానితులు, ఇతర వ్యక్తుల పట్ల నిఘా ఏర్పాటుచేసి ఉంచారు.

ఔటర్‌పై వాహనం ఢీకొని ఇద్దరు దుర్మరణం

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: గుర్తుతెలియని భారీ వాహనం కారును ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి చెందారు. బీడీఎల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ వేణుగోపాల్‌రెడ్డి తెలిపిన వివరాలు.. నగరంలోని తాడ్‌బన్‌లో నివాసం ఉంటున్న జహీర్ (30), కాలాపత్తార్‌కు చెందిన సయ్యద్ షకీల్ (32) మిత్రులు. ముత్తంగిలో ఔటర్‌కు ఆనుకొని ఉన్న ఓ హోటల్ వద్ద పాన్‌షాపు నిర్వహిస్తున్నారు. బుధవారం రాత్రి ఇద్దరూ కలిసి కారులో ముత్తంగి జంక్షన్ నుంచి ఔటర్ ఎక్కారు. అక్కడి నుంచి శంషాబాద్ వైపు వెళుతుండగా.. వెలిమెల గ్రామం వద్ద గుర్తుతెలియని భారీ వాహనం వీరి కారును వెనుకనుంచి ఢీ కొట్టింది. దీంతో ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు చెప్పారు.


బస్సు కిందపడి ఒకరి మృతి

నారాయణగూడ, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు బస్సు వెనుక చక్రాల కింద పడి ద్విచక్రవాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందాడు. నారాయణగూడ ఇన్‌స్పెక్టర్ బండారి రవీందర్ యాదవ్ కథనం ప్రకారం.. నారాయణగూడ మెల్కోటే పార్కు దగ్గరున్న వెంకటస్వామినగర్‌లో నివాసముండే అబ్దుల్ రషీద్ (50) తిలక్‌నగర్ ఆసుపత్రిలో కాపలాదారుగా పని చేస్తున్నాడు. గురువారం ఉదయం విధులు ముగించుకొని ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తూ నారాయణగూడ ఫ్లైఓవర్ కింద నుంచి హిమాయత్‌నగర్ వైపు వెళుతున్నాడు. ప్రయాణికులతో ఘట్‌కేసర్ నుంచి మెహిదీపట్నం వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఫ్లైఓవర్ పైనుంచి కిందకు వస్తోంది. ఫుట్‌బోర్డుపై విద్యార్థులు వేలాడుతున్నారు. వారిని తప్పించే ప్రయత్నంలో రషీద్ నడుపుతున్న ద్విచక్ర వాహనం కుడిపైపు బస్సుకు తగిలి అదుపు తప్పింది. కిందపడిన రషీద్ నడుం భాగం నుంచి బస్సు వెనుక చక్రాలు వెళ్లడంతో మృతి చెందాడు. ఎస్సై నాగార్జునరెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.





కోట వద్ద పోలీసులు, విద్యార్థుల కృత్యాలు



కవాతు చేస్తున్న విద్యార్థులు



స్టేజి ఏర్పాటు పనులు

పంద్రాగస్టు.. గోల్కొండ మురిసేట్టు

గోల్కొండ, న్యూస్‌టుడే: చారిత్రక గోల్కొండ కోటలో జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. గురువారం నుంచి పరేడ్ కృత్యాలు ప్రారంభమయ్యాయి. కోట ప్రధాన గేటు వద్ద గల ఉద్యానవనంలో పోలీసులు పరేడ్ నిర్వహించారు. రాణిమహల్ వద్ద జెండా ఎగురవేసే ప్రాంతంలో పాఠశాల విద్యార్థులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవంలో గురుకుల విద్యార్థులు వేదిక వద్ద త్రివర్ణ పతాకాలతో సందడి చేయనున్నారు. ముఖ్యమంత్రి జెండా ఎగరవేసే స్టేజీని ఏర్పాటు చేశారు. 65 మీటర్ల పొడవైన జెండాపోల్‌ను సిద్ధం చేస్తున్నారు. జెండా ఎగరవేసే ప్రాంగణంలో చౌకీలు అతిథులు కూర్చునేందుకు కుర్చీలు వేస్తారు. సీఎం లంగర్‌హౌస్ మీదుగా టిప్పుఖాన్‌పూల్‌బ్రిడ్జి, రామ్‌దేవ్‌గూడల మీదుగా కోటకు చేరుకుంటారు. కోట వద్ద దారిలోని ప్రహరీలకు అందమైన చిత్రాలు వేస్తున్నారు.

కనులపండువగా మహా రథోత్సవం

ముగిసిన రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు





రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

బర్కత్‌పుర: బర్కత్‌పురలోని మంత్రాలయ శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో మూడు రోజులుగా జరుగుతున్న రాఘవేంద్రస్వామి 346వ ఆరాధనోత్సవాలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన మహా రథోత్సవ ఊరేగింపు నేత్రపర్వంగా కొనసాగింది. అంతకుముందు మంత్రాలయ మఠంలో ఉత్తరారాధన నిర్వహించారు. విశ్రాంత డీజీపీ ప్రభాకర్‌రావు, విశ్రాంత ఐఏఎస్ అధికారి సుధీర్, దైవజ్ఞశర్మ, తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మఠం మేనేజర్ రాఘవేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు. బర్కత్‌పుర లింగంపల్లిలో గల శ్రీరాఘవేంద్రస్వామి బృందావన సమితిలో నిర్వహిస్తున్న ఆరాధనోత్సవాల ముగింపు సందర్భంగా పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. జాతీయ బాల కార్మిక సలహామండలి వైస్ ఛైర్మన్ బి.వెంకట్‌రెడ్డి, భాజపా నగర ఉపాధ్యక్షులు కన్నె రమేశ్‌యాదవ్, స్థానిక నేతలు శీర్‌సాగర్, కృష్ణకుమార్, హజారీబాబు, బృందావన సమితి కార్యదర్శి బీపీ రాఘవేందర్‌రావు, మేనేజర్ నర్సింహాచార్ పాల్గొన్నారు.

నవరస భరితం.. అస్సామీ నాటకం



ప్రజల కోసం ప్రాణాలను త్యాగం చేసిన ఓ మహిళ వ్యథను కళ్లకు కడుతూ ప్రదర్శితమైన 'కమలా కున్‌వారీర్ సాధు' అస్సామీ నాటకం ఆద్యంతం సరికొత్తగా సాగింది. స్త్రీ పురుష పాత్రలన్నీ మహిళలే పోషించి మెప్పించారు. అభినయ థియేటర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహిస్తున్న జాతీయ బహు భాషా నాటకోత్సవాల్లో గురువారం దీనిని ప్రదర్శించారు.

– న్యూస్‌టుడే, రవీంద్రభారతి



बैंक ऑफ़ इंडिया
బ్యాంక్ ఆఫ్ ఇండియా BOI

రికవరీ డిపార్ట్‌మెంట్,

10-1-1199/2, PTI బిల్డింగ్, 2వ అంతస్తు, ఏ.సి. గార్డ్స్, హైదరాబాద్-500004.
ఫోన్: 040–23328143, 040-23322861,
Email: AssetRecovery.Telangana@bankofindia.co.in

SARFAESI చట్టం, 2002 క్రింద ఇ-వేలం అమ్మకం ప్రకటన మరియు రుణగ్రహీత / గ్యారంటర్లకు నోటీసు

పైన తెలిపిన చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడిన నోటీసునునుసరించి బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున బ్యాంకు యొక్క అధీకృత అధికారిచే దిగువ తెలిపిన ఆస్తులు స్వాధీనపర్చుకోబడినవి. సదరు చట్టం యొక్క రూల్ 8 & 9 క్రింద దిగువ వివరించబడిన ఆస్తులను **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే"** స్థితిలో ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా విక్రయించాలని బ్యాంకు యొక్క అధీకృత అధికారి నిర్ణయించారు.

అమ్మకం తేది మరియు సమయం: 12-9-2017 ఉ. 11.00 గం. నుండి మ. 1.30 గం. వరకు (అమ్మకం ముగిసేంత వరకు బహుళ పొడిగింపులతో)

ఆస్తి తనిఖీ తేది / సమయం: 1-9-2017, ఉ. 11.00 గం. నుండి మ. 2.00 గం. మధ్య

క్రమ సంఖ్య	రుణగ్రహీతలు / గ్యారెంటర్ పేరు మరియు బకాయి మొత్తము	ఆస్తి వివరము
1.	**1) 1.** శ్రీమతి వెనిల కన్నన్, ఫ్లాట్ నెం. 10, ఫ్లాట్ నెం. 201, IIవ అంతస్తు, లలాల్ పద్మమ బిల్డింగ్, మాలని కాలనీ, బాపూజీనగర్, న్యూ బోయిన్‌పల్లి, సికింద్రాబాద్-500011. 2. శ్రీ పెరియస్వామి కన్నన్, ఫ్లాట్ నెం. 10, ఫ్లాట్ నెం. 201, IIవ అంతస్తు, లలాల్ పద్మ బిల్డింగ్, మాలని కాలనీ, బాపూజీనగర్, న్యూబోయిన్‌పల్లి, సికింద్రాబాద్-500011. బకాయి మొత్తము: టర్మ్‌లోన్‌లో రూ. 24,91,320/- + సాలుకు 9.70% చొప్పున వడ్డీ + 30-6-2006 నుండి నెలవారీ రెస్ట్‌లతో 2.00% చొప్పున అపరాధ వడ్డీతో పాటు వ్యయాలు, ఖర్చులు వగైరా. 2) 1. మెసర్స్ తిరుమలై ఎంటర్‌ప్రైజెస్, ప్లాట్ నెం. 10, షాప్ నెం. 1, మాలని కాలనీ, భావన ఎన్‌క్లేవ్, బాపూజీనగర్, బోయినపల్లి, సికింద్రాబాద్-500011. 2. శ్రీమతి వెనిల కన్నన్, ప్లాట్ నెం. 10, ఫ్లాట్ నెం. 201, IIవ అంతస్తు, లలాల్ పద్మ బిల్డింగ్, మాలని కాలనీ, బాపూజీనగర్, న్యూబోయినపల్లి, సికింద్రాబాద్-500011. 3. శ్రీ పెరియస్వామి కన్నన్, ప్లాట్ నెం. 10, ఫ్లాట్ నెం. 201, IIవ అంతస్తు, లలాల్ పద్మ బిల్డింగ్, మాలని కాలనీ, బాపూజీ నగర్, న్యూబోయిన్‌పల్లి, సికింద్రాబాద్-500011. బకాయి మొత్తము: క్యాస్ క్రెడిట్‌లో రూ. 8,34,004.86 + సాలుకు 11.85% చొప్పున వడ్డీ + 28.6.2016 నుండి నెలవారీ రెస్టులతో 2.00% చొప్పున అపరాధ వడ్డీతో పాటు వ్యయాలు, ఖర్చులు వగైరా. సంప్రదించవల్సిన నెం.లు 040-23323923, 2332 3924, క్రెడిట్ డిపార్ట్‌మెంట్. 040-23300449. **శాఖ: ఖైరతాబాద్.**	శ్రీమతి **K.** వెనిల, W/o P.కన్నన్ పేరిట ఉన్న, తెలంగాణ, మెదక్ జిల్లా, పటాన్‌చెరు మండలం, అమీన్‌పూర్ గ్రామం మరియు గ్రామపంచాయతీ, సర్వే నెం. 331, ప్లాట్ నెంబర్లు 88 & 89, B.V.M.రెసిడెన్సీ వద్ద 400 చ.గ. నుండి 20 చ.గ. విస్తీర్ణంగల అవిభాజ్య భూమి వాటాతో పాటు 1115 చ.అ. విస్తీర్ణం (కామన్ ఏరియాలు, బాల్కనీ & కారు పార్కింగ్‌తో సహా) కలిగిన, మూడవ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. T-301 సెల్లార్ + G.F+4 అంతస్తులు). **దీని సరిహద్దులు:– ఉత్తరం:** ఓపెన్ టు స్కై & కారిడార్, **తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై. **రిజర్వు ధర: రూ. 16,20,000/-,** **ధరావతు: రూ.2,00,000/-**
2.	**1.** శ్రీ విజయ్ రాజు కందింటి, H.No.1-7-507/A/4/1, రిసాలగడ్డ, జమిస్తాన్‌పూర్, ముషీరాబాద్, హైదరాబాద్-500020. **2.** శ్రీమతి పెర్సెస్ కందింటి, H.No.1-7-507/A/4/1, రిసాలగడ్డ, జమిస్తాన్‌పూర్, ముషీరాబాద్, హైదరాబాద్-500020. **బకాయి మొత్తము:** కాలపరిమితి రుణంలో **రూ. 13,03,292/-** + సాలుకు 9.65% చొప్పున వడ్డీ + 30-9-2016 నుండి నెలవారీ రెస్టులతో 2.00% అపరాధ వడ్డీతో పాటు వ్యయాలు, ఖర్చులు వగైరా. సంప్రదించవల్సిన నెం.లు 040-23323923, 2332, 3924, క్రెడిట్ డిపార్ట్‌మెంట్. 040-23300449. **శాఖ: ఖైరతాబాద్.**	శ్రీ **K.**విజయ్‌రాజు **S/o K.**ఏసురత్నం పేరిట, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, దమ్మాయిగూడ G.P, నాగారం గ్రామ శివారు, దమ్మాయిగూడ, తిరుమల ఎన్‌క్లేవ్ ఫేజ్-II, సర్వే నెం. 389 భాగంలో ప్లాట్ నెం. 25, వెంకటేశ్వర రెసిడెన్సీ వద్ద మొత్తం 397.22 చ.గ. విస్తీర్ణంగల భూమి నుండి 30.0 చ.గ. లేదా 25.08 చ.మీ. విస్తీర్ణంగల దామాషా అవిభాజ్య భూమి వాటా మరియు 1000 చ.అ. నిర్మిత విస్తీర్ణం (కామన్ ఏరియాలు, స్కూటరు & కారు పార్కింగ్‌తో సహా) గల, రెండవ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 201, దీని సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 202, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై. **రిజర్వు ధర: రూ. 16,07,000/-, ధరావతు: రూ.2,00,000/-**
3.	**1.** శ్రీ శ్రీనివాస్‌రెడ్డి ఇందేలు, ఫ్లాట్ నెం. 202, వల్లురమ రెసిడెన్సి, కపిల్ నగర్, హైదర్‌షాకోట్, రాజేంద్రనగర్ మండలం, హైదరాబాద్ - 500008, రంగారెడ్డి జిల్లా. **2.** శ్రీమతి ఉమ మహేశ్వరి ఇందేలు, ఫ్లాట్ నెం. 202, వల్లురమ రెసిడెన్సి, కపిల్ నగర్, హైదర్‌షాకోట్, రాజేంద్రనగర్ మండలం, హైదరాబాద్ - 500008, రంగారెడ్డి జిల్లా **బకాయి మొత్తము:** రూ. **20,04,260/-** + సాలుకు 9.70% చొప్పున వడ్డీ + 30-9-2016 నుండి నెలవారీ రెస్టులతో 2.00% అపరాధ వడ్డీతో పాటు వ్యయాలు, ఖర్చులు వగైరా. (మిగిలిన బకాయి లెక్కించినప్పుడు తదుపరి రికవరి చేయబడిన మొత్తం పరిగణలోకి తీసుకోబడుతుంది) సంప్రదించవల్సిన నెం.లు 040-23323923, 2332, 3924, క్రెడిట్ డిపార్ట్‌మెంట్, 040-23300449, **శాఖ: ఖైరతాబాద్.**	శ్రీ ఇందేలు శ్రీనివాస్‌రెడ్డి **S/o. I.**వెంకటేశ్వర్‌రెడ్డి పేరిట ఉన్న తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మండలం, హైదర్‌షాకోట్ గ్రామం & GP వద్ద ప్లాటు నెం.లు 19, 20 & 21 సర్వే నెం. 2/4/E/2, వల్లురమ రెసిడెన్సీ వద్ద 44.00 చ.గజాలు లేదా 36.78 చ.మీ. (454.66 చ.గజాల నుండి) విస్తీర్ణం గల అవిభాజ్య భూమి వాటాతోపాటు రెండవ అంతస్తు 1078 చ.అ. నిర్మిత విస్తీర్ణం (కార్ పార్కింగ్‌తో సహా)తో నివాస ఫ్లాట్ నెం. 202. దీని సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, తూర్పు: మెట్లు & ఫ్లాట్ నెం. 201, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: లిఫ్ట్ & ఫ్లాట్ నెం. 203. **రిజర్వు ధర: రూ. 16,50,000/-, ధరావతు: రూ.2,00,000/-**
4.	**1. M/s** స్పెక్ట్రా కెమ్ ల్యాబ్స్, సర్వే నెం. 39/A, బాచారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా-501505. **2. M/s** స్పెక్ట్రా కెమ్ ల్యాబ్స్, 2-4-157, ప్లాట్ నెం. 88, రోడ్ నెం. 14, వెంకటేశ్వర ఆలయం సమీపంలో, స్నేహపురి కాలనీ, నాగోల్, హైదరాబాద్-500035. **3.** శ్రీ లక్ష్మణ్ గౌడ్ డొంకని, 2-74, గంగానగర్ కాలనీ, బొంగ్లూర్ క్రాస్ రోడ్, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డిజిల్లా-501510. **4.** శ్రీమతి పద్మావతి డొంకని, 2-74, గంగానగర్ కాలనీ, బొంగ్లూర్ క్రాస్ రోడ్, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డిజిల్లా-501510. **బకాయి మొత్తము:** క్యాష్ క్రెడిట్‌లో **రూ. 2,09,24,251.91/-** + 28-6-2016 నుండి సాలీనా 14.00% చొప్పున వడ్డీ + మంత్లీ రెస్ట్‌లతో సాలీనా 2.00% అపరాధ వడ్డీ మరియు 30-6-2016 నుండి మంత్లీ రెస్ట్‌లతో సాలీనా 2.00% + సాలీనా 14.50% చొప్పున రూ. 41,43,606.85/- మరియు ఖర్చులు. కాంటాక్ట్ నెంబర్లు: 040-23323923, 23323924, క్రెడిట్ డిపార్ట్‌మెంట్ 040-23300449, **శాఖ: ఖైరతాబాద్.**	శ్రీ డొంకని లక్ష్మణ్ గౌడ్ మరియు శ్రీమతి డొంకని పద్మావతి పేరిట ఉన్న, తెలంగాణ, హైదరాబాద్, అమీర్‌పేట్, మైత్రీ విహార్ కాంప్లెక్స్, ఫ్లాట్ నెంబర్లు 6 & 7, టౌన్ సర్వే నెంబర్లు 6, 7, 8, 15 & 16 మరియు సర్వే నెంబర్లు 6, 7, 8, 9, 10, 40, 244, 245 & 245లో భాగమైన మంజీరా స్క్వేర్, GHMC No. 7-1-419/9/MS/301/B వద్ద 130.00 చ.గ. విస్తీర్ణంగల అవిభాజ్య భూమి వాటాతోపాటు, సెల్లార్‌లో 130.00 చ.అ. ఒక కారు పార్కింగ్ స్పేస్‌తోపాటు మూడవ అంతస్తులో 3180 చ.అ. సూపర్ బిల్టప్ ఏరియా గల, నెం. 301Bని కలిగిన వాణిజ్య కార్యాలయ వసతి. **దీని సరిహద్దులు:– ఉత్తరం:** కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **తూర్పు:** ఓపెన్ టు స్కై, **పడమర:** కార్యాలయ వసతి నెం. 301A. **రిజర్వు ధర: రూ. 1,31,85,000/-, ధరావతు: రూ.14,00,000/-**
5.	**(1) M/s** శ్రీ మార్కెటింగ్ అసోసియేట్స్, 1-4-879/63, ప్లాట్ నెం. 100, ఎస్‌బిఐ స్టాఫ్ కాలనీ, వెంచర్-1, గాంధీనగర్, హైదరాబాద్-500080. **(2)** శ్రీమతి కాట శ్రీ రామ జయంతి, 8-41/2, NCL ఎన్‌క్లేవ్ కాలనీ, పేట్ బషీరాబాద్, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500067. **(3)** శ్రీ కాట సత్య లింగ ప్రసాద్, 8-41/2, NCL ఎన్‌క్లేవ్ కాలనీ, పేట్ బషీరాబాద్, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500067. బకాయి మొత్తము: రూ. **2,13,53,892.23** + సాలీనా 14.00% చొప్పున వడ్డీ + మంత్లీ రెస్ట్‌లతో 2.00% అపరాధ వడ్డీ మరియు ఖర్చులు, వ్యయాలు, వగైరాలతో. కాంటాక్ట్ నెంబర్లు: 040-23323923, 23323924, క్రెడిట్ డిపార్ట్‌మెంట్ 040-23300449, **శాఖ: ఖైరతాబాద్.**	శ్రీమతి కాట శ్రీ రామ జయంతి పేరిట ఉన్న, రంగారెడ్డి జిల్లా, మేడ్చల్ రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, కొంపల్లి గ్రామం మరియు గ్రామపంచాయతీ, సర్వే నెంబర్లు 143, 144, 145 యొక్క భాగంలో ఉన్న, పామ్ స్ప్రింగ్స్ అపార్ట్‌మెంట్స్, రిజర్వ్‌డ్ కారు పార్కింగ్ స్పేస్ నెం. 49 మరియు 72.24 చ.గ. (1 ఎకరం 27 గుంటల విస్తీర్ణంగల మొత్తం భూమి నుండి) విస్తీర్ణంగల అవిభాజ్య భూమి వాటాతోపాటు 326.0 చ.అ. విస్తీర్ణంగల కామన్ ఏరియా మరియు 1480.0 చ.అ. నిర్మిత విస్తీర్ణంగల, ఐదవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 501, (GP ఇంటి నెం. 3-32/1/501). **దీని సరిహద్దులు:– ఉత్తరం:** ఫ్లాట్ నెం. 503, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఓపెన్ టు స్కై. **రిజర్వు ధర: రూ. 30,87,000/-, ధరావతు: రూ.4,00,000/-**
6.	**1. M/s.** రాఘవేంద్ర HDPE పైప్ ఫిట్టింగ్ ఇండస్ట్రీస్, ప్లాట్ నెం. 119/4, ఫేజ్-II, IDA, చెర్లపల్లి, హైదరాబాద్ - 500051, **2.** శ్రీమతి రత్నకుమారి చిరుమామిళ్ళ, 10-4-80/D/1/577, A.C.S.నగర్, ఈస్ట్‌మారెడ్‌పల్లి, సికింద్రాబాద్-500026, **3.** శ్రీ **Ch.** శ్రీహరి, 10-4-80/D/1/577, A.C.S.నగర్, ఈస్ట్ మారెడ్‌పల్లి, సికింద్రాబాద్-500026. **బకాయి మొత్తము:** క్యాష్ క్రెడిట్‌కు సంబంధించి **రూ. 25,997/-** + 29-6-2016 నుండి సాలుకు 13.50% చొప్పున వడ్డీ మరియు **రూ. 1,29,09,155.18** + 30-6-2016 నుండి 14.50% వంతున వడ్డీ. సంప్రదించాల్సిన నెంలు. 040-23323923, 23323924, క్రెడిట్ డిపార్ట్‌మెంట్, 040-23300449, **శాఖ: ఖైరతాబాద్.**	షెడ్యూలు **A:** శ్రీమతి **P.** రత్నకుమారి **D/o. P.** కోటేశ్వరరావు పేరిట, రంగారెడ్డి జిల్లా, కీసర రెవెన్యూ మండలం, కాప్రా మున్సిపాలిటీ, నాగార్జుననగర్ కాలనీ, బ్లాక్ నెం. 9 క్రింద సర్వే నెం. 232 & 243లో ప్లాట్ నెం. 80 భాగం గల ఆవరణపై 165 చ.గ. లేదా 137.94 చ.మీ. విస్తీర్ణం గల ఖాళీ ప్లాట్. దీని సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: 25' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 42, పడమర: ప్లాట్ నెం. 80/1లో భాగం. **రిజర్వు ధర: రూ. 22,73,000/-, ధరావతు: రూ.3,00,000/-** శ్రీమతి **P.** రత్నకుమారి **D/o P.** కోటేశ్వరరావు పేరిట, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, GHMC మల్కాజ్‌గిరి సర్కిల్ మరియు మండలం పరిధిలో మల్కాజ్‌గిరి, సంతోషిమానగర్ కాలని, సర్వే నెం. 328/1లో ప్లాట్ నెం.లు 59 & 60 నందు H.No. 30-188/4, శ్రీకరమ్ వద్ద 575.5 చ.గ. నుండి 66 చ.గ. అవిభాజ్య భూమి వాటాతో 1500 చ.అ. (కామన్ ఏరియాలు మరియు కారు పార్కింగ్‌కు కేటాయించిన 100 చ.అ. స్థలం) నిర్మిత ఏరియాతో నాల్గవ అంతస్తుపై నివాసఫ్లాట్ నెం. 402 **రిజర్వు ధర: రూ. 27,89,000/-, ధరావతు: రూ.3,00,000/-**
7.	**1. M/s.** చాంద్ విజువల్స్, 8-2-686/9/5(P), పార్క్ వ్యూ ఎన్‌క్లేవ్, రోడ్ నెం. 12, బంజారాహిల్స్, హైదరాబాద్. **2.** శ్రీ చాంద్ షేక్, 8-2-686/9/5(P), పార్క్ వ్యూ ఎన్‌క్లేవ్, రోడ్ నెం. 12, బంజారాహిల్స్, హైదరాబాద్. **3.** శ్రీ సుభాని షేక్, 8-2-686/9/5(P), పార్క్ వ్యూ ఎన్‌క్లేవ్, రోడ్ నెం. 12, బంజారాహిల్స్, హైదరాబాద్. **బకాయి మొత్తము:** క్యాష్ క్రెడిట్‌లో రూ. **51,89,516/-** + సాలుకు 14.00% చొప్పున వడ్డీ + 28.6.2016 నుండి నెలవారీ రెస్ట్‌లతో సాలుకు 2.00% చొప్పున అపరాధ వడ్డీ మరియు రూ. 1,83,05,483.12/- సాలుకు 14.05% చొప్పున + 30.6.2016 నుండి నెలవారీ రెస్ట్‌లతో సాలుకు 2.00% మరియు వ్యయం. కాంటాక్ట్ నెం.లు 040-23323923, 23323924, క్రెడిట్ డిపార్ట్‌మెంట్. 040-23300449. **శాఖ: ఖైరతాబాద్.**	షెడ్యూల్ **A:** శ్రీ చాంద్‌షేక్ పేరిట ఉన్న తెలంగాణ రాష్ట్రము, హైదరాబాద్, అమీర్‌పేట, మైత్రివిహార్ కాంప్లెక్స్ వద్ద MCH No. 7-1-419/9 కలిగిన ఆవరణలో సర్వే నెం. 6, 7, 8, 9, 10, 40, 244, 245 & 246 మరియు టౌన్ సర్వే నెం.లు 6, 7, 8, 15 & 16 ప్లాట్ నెం. 6 & 7భాగమైన 90.00 చ.గజాల విస్తీర్ణం గల అవిభాజ్య భూమి వాటాతోపాటు సెల్లార్ ఫ్లోర్‌లో 130 చ.అ. విస్తీర్ణం గల ఒక కార్ పార్కింగ్‌స్థలంతోపాటు 'మంజీర స్క్వేర్'గా పేరుగాంచిన భవనంలో GHMC No. 7-1-419/9/MS/302 కలిగిన మూడవ అంతస్తు, నెం. 302 వద్ద గల 2305 చ.అ. విస్తీర్ణం గల సూపర్ బిల్టప్ ఏరియాతో వాణిజ్య కార్యాలయ స్థలం మరియు **సరిహద్దులు: ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** కారిడార్, **తూర్పు:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఖాళీస్థలం నెం. 303 **రిజర్వు ధర: రూ. 86,67,000/-, ధరావతు: రూ.9,00,000/-**

(మిగతా 5వ పేజీలో)

(4వ పేజీ తరువాయి)

8	1) M/s వరలక్ష్మి సిస్టమ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న దీని ప్రొప్రైటర్ శ్రీ జేజి B.R. పాలకొల్లు, నెం. 1-8-100/2 (కొత్త నెం. 1-9-96), రోడ్ నెం. 7A, ద్వారకాపురం కాలని, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్. 2) శ్రీమతి పాలకొల్లు వరలక్ష్మి, నెం. 1-8-100/2 (కొత్త నెం. 1-9-96), రోడ్ నెం. 7A, ద్వారకాపురం కాలని, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్. **బకాయి మొత్తము:** రూ. **1,01,69,105.42/-** + సాలుకు 18.50% చొప్పున తదుపరి వడ్డీ + 31-3-2015 నుండి నెలవారీ రెస్టులతోపాటు వ్యయాలు, ఖర్చులు వగైరా. సంప్రదించవల్సిన నెం. 040-23328143. **శాఖ: అసెట్ రికవరీ బ్రాంచి, తెలంగాణ జోన్.**	**శ్రీ జేజి B.R. పాలకొల్లు** పేరిట, సికింద్రాబాద్, న్యూబోయిగూడ, జైనగర్ కాలని, 6-3-175 మరియు 63-3-175/1 వద్ద 36 చ.గ. విస్తీర్ణం గల అవిభాజ్య భూమి వాటాతోపాటు లోటస్ వ్యూ అపార్ట్‌మెంట్ వద్ద పార్కింగ్ మరియు 880 చ.అ. (కామన్ ఏరియాతో సహా) విస్తీర్ణం గల, రెండవ అంతస్తు, నివాస ఫ్లాట్ నెం. 305, దీని **సరిహద్దులు:** ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: కారిడార్, ఫ్లాట్ నెం. 304, తూర్పు: స్టెయిర్ కేస్, ఫ్లాట్ నెం. 301, పడమర: ఓపెన్ టు స్కై. **రిజర్వు ధర: రూ. 19,00,000/- ధరావతు: రూ. 2,00,000/-**
9	1) M/s. శ్రీనివాస పాలిమర్స్, లక్ష్మీ నిలయమ్ అపార్ట్‌మెంట్, 1వ అంతస్తు, ఫ్లాట్ నెం. 101 ESI మెడికల్ గోడౌన్ వెనుక, S.R. నగర్, హైదరాబాద్ 2) M/s. శ్రీనివాస పాలిమర్స్, సర్వే నెం. 131 & 132, అమీన్‌పూర్ గ్రామం, పటాన్‌చెరు మండలం, మెదక్ జిల్లా 3) శ్రీ K.K. శ్రీనివాస సాగర్, ఫ్లాట్ నెం. 101 మొదటి అంతస్తు, ప్లాటు నెం. 281/2A, KK టవర్స్, 6వ ఫేజ్, KPHB కాలని, హైదరాబాద్- 500082. 4) శ్రీమతి కొత్త ఉప్పరి అనురాధ, ఫ్లాట్ నెం. 101 మొదటి అంతస్తు, ప్లాట్ నెం. 281/2A, KK టవర్స్, 6వ ఫేజ్ KPHB కాలని, హైదరాబాద్ -500082 . **బకాయి మొత్తము:** క్యాష్ క్రెడిట్ ఖాతాలో **రూ. 1,13,25,000/-** + 29.12.2015 నుండి వర్తింపుతో సాలుకు 14.00% చొప్పున వడ్డీ మరియు టర్మ్‌లోన్ ఖాతాలో **రూ. 1,47,07.533.85/-** + 31.12.2015 నుండి వర్తింపుతో సాలుకు 14.50% చొప్పున వడ్డీ, రెండూ వ్యయాలు, ఖర్చులతో నెలవారీ రెస్టులు. కాంటాక్ట్ నెం. 040-23328143. **శాఖ: అసెట్ రికవరీ బ్రాంచ్, తెలంగాణ జోన్.**	**శ్రీ K.K. శ్రీనివాస సాగర్** పేరిట ఉన్న మెదక్ జిల్లా, పటాన్‌చెరు మండలం, అమీన్‌పూర్ గ్రామం, సర్వే నెం.లు 131 & 132లో ప్లాట్ నెం.లు 303/A, 304 మరియు 305 వద్ద 600చ.గజాల విస్తీర్ణం గల భూమి మరియు దాని మీద భవనాలు, కట్టడాలు, సర్వీస్‌లు మరియు సౌకర్యాలు, మరియు **సరిహద్దులు:** ఉత్తరం: 30 అ.రోడ్, దక్షిణం: ప్లాట్ నెం. 321/B, ప్లాట్ నెం. 321/A & ప్లాట్ నెం. 321/B, ప్లాటు నెం. 321/C, తూర్పు: ప్లాటు నెం. 303/A, ప్లాటు నెం. 304,పొరుగువారు, పడమర: ప్లాటు నెం. 305, ప్లాట్ నెం. 306 & ప్లాటు నెం. 304. **రిజర్వు ధర: రూ. 34,50,000/- ధరావతు: రూ. 4,00,000/-**
10	1) M/s సురక్ష బ్రిక్స్, సర్వే నెం. 124/1, NTR నగర్, గోపనపల్లి గ్రామం, విప్రో బిల్డింగ్ వెనుక, రాజేంద్రనగర్ మండలం, రంగారెడ్డి జిల్లా. 2) శ్రీ మధురకవి నాగరాజ్, H.No. 1-8-449/14, ప్లాట్ నెం. 19, వీధి నెం. 2, పట్టిగడ్డ, బేగంపేట్, సికింద్రాబాద్-500003. 3) శ్రీమతి మధురకవి సుజాత, H.No. 1-8-449/14, ప్లాట్ నెం. 19, వీధి నెం. 2, పట్టిగడ్డ, బేగంపేట్, సికింద్రాబాద్-500003. 4) శ్రీ మధురకవి బిక్షపతి, H.No. 1-8-449/14, ప్లాట్ నెం. 19, వీధి నెం. 2, పట్టిగడ్డ, బేగంపేట్, సికింద్రాబాద్-500003. **బకాయి మొత్తము:** క్యాష్ క్రెడిట్‌లో **రూ. 19,598.55/-** + 26-2-2016 నుండి నెలవారీ రెస్టులతో సాలీనా 14.00% రేటు వంతున వడ్డీ మరియు టర్మ్ లోన్‌లో రూ. **1,68,24,017.28/-** + 30-3-2016 నుండి నెలవారీ రెస్టులతో సాలీనా 14.50% రేటు వంతున వడ్డీ మరియు ఖర్చులు, వ్యయాలు, వగైరా. కాంటాక్ట్ నెం. 040-23328143. **బ్రాంచ్: అసెట్ రికవరీ బ్రాంచ్, తెలంగాణ జోన్.**	**శ్రీమతి మధురకవి సుజాత** పేరిట ఉన్న, సికింద్రాబాద్, బేగంపేట్, వికార్‌నగర్ మైనారిటీ కాలనీ, పట్టిగూడ ఆఫీసర్స్ కాలనీ, స్ట్రీట్ నెం. 2, ప్లాట్ నెం. 19, H.No. 1-8-449/14 వద్ద 300 చ.గ. లేదా 250.8 చ.మీ. విస్తీర్ణంగల భూమి మరియు గ్రౌండ్, మొదటి, రెండవ అంతస్తు మరియు టెర్రెస్‌తోకూడిన 7,016.43 చ.అ. విస్తీర్ణంగల నివాస గృహము మరియు యితర కట్టడాలు, నిర్మాణాలు, సదుపాయాలు మరియు సేవలు. దీని **సరిహద్దులు:–** ఉత్తరం: 20" వెడల్పు రోడ్డు, దక్షిణం: 30" వెడల్పు రోడ్డు, తూర్పు: పొరుగువారి భూమి, పడమర: పొరుగువారి భూమి. **రిజర్వు ధర: రూ. 1,82,00,000/- ధరావతు: రూ. 19,00,000/-**
11	1) మెసర్స్ SMM పేపర్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్, 28/1/5, రోడ్ నెం.15, IDA నాచారం, హైదరాబాద్-500076, 2) శ్రీ V.సతీష్‌బాబు, నెం.27-10-4/3/1, కృప కాంప్లెక్స్, L.B.నగర్, నేరేడ్‌మెట్ రోడ్, సఫిల్‌గూడ, హైదరాబాద్-500056, 3) శ్రీ V.సాంబశివరావు, నెం.2-65/80, దండమూడి ఎన్‌క్లేవ్, జీడిమెట్ల, పేట్‌బషీరాబాద్, హైదరాబాద్-500056, 4) శ్రీ B.V.రామ్‌కుమార్, శ్రీమతి B.V.N.హేమ, W/o శ్రీ B.V.రామ్‌కుమార్, ఐరువురూ R/o ప్లాట్ నెం.L-52, వేద్ విహార్, AWHO కాలని, సికింద్రాబాద్-500015, 5) శ్రీమతి B.పూర్ణ కుమారి W/o శ్రీ V.సతీష్‌బాబు, 27-10-4/3/1, కృప కాంప్లెక్స్, L.B.నగర్, నేరేడ్‌మెట్ రోడ్, సఫిల్‌గూడ, హైదరాబాద్-500056. 6. శ్రీ మహేష్‌దీప్‌చంద్ గాంధి, ప్లాట్ నెం.6, లీల రెసిడెన్సీ, బాత్రా లే అవుట్, ఉల్కానగిరి, ఔరంగాబాద్, మహారాష్ట్ర. **బకాయి మొత్తము:** రూ. **4,95,25,473.28** + 14.65% చొప్పున వడ్డీ మరియు నెలవారీ రెస్టులతో 15.15% చొప్పున. కాంటాక్ట్ నెం.040-23328143 **శాఖ: ఎసెట్ రికవరీ బ్రాంచి, తెలంగాణ జోన్.**	మెసర్స్ SMM పేపర్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట ఉన్న R.R.జిల్లా, ఉప్పల్ మండలం, నాచారం గ్రామం, IDA నాచారం, సర్వే నెం.124 భాగం, ప్లాట్ నెం.A-28/1/5 వద్ద గల 2794.64 చ.గ. విస్తీర్ణంగల భూమి మరియు దానిపైన నిర్మించబడిన ఫ్యాక్టరీ షెడ్స్ మరియు బిల్డింగ్స్. దీని **సరిహద్దులు:–** **ఉత్తరం:** ప్లాట్ నెం.A-28/1/4, **దక్షిణం:** ఉమ్మడి సౌకర్యాల కొరకు ఉన్న ప్రదేశం, **తూర్పు:** 40' వెడల్పు రోడ్డు, **పడమర:** ఉమ్మడి సౌకర్యాల కొరకు ఉన్న ప్రదేశం. **రిజర్వు ధర: రూ. 4,55,00,000/- ధరావతు: రూ. 46,00,000/-**
12	మెసర్స్ ముగ్ద గ్రాఫిక్స్ ప్ర.లిమిటెడ్, 6-2-1/ఎ, వ్యూ టవర్స్, లక్డికాపూల్, హైదరాబాద్-4 (2) శ్రీ డిఎల్‌వి సుబ్బారావు, 6-2-1/ఎ, వ్యూ టవర్స్, లక్డికాపూల్, హైదరాబాద్-4 (3) శ్రీ బొద్దులూరి సుబ్బారావు 6-1-1059/304, తాజ్ ఎన్‌క్లేవ్, ఖైరతాబాద్, హైదరాబాద్-4 (4) శ్రీ నందమూరి నాగేశ్వర రావు, 12-2-58/2, వీధి నెం.4, మూసాపేట, హైదరాబాద్ -18 (5) శ్రీమతి జంపూవరపు వెంకట కనకదుర్గమ్మ, 44-1-42, గుండల సెంటర్, విజయవాడ-520004 (6) శ్రీమతి జెఎన్.వి.ఆర్.ఎల్. సుజాత, నెం. 9-1-18/87, డిఫెన్స్ కాలనీ, లంగర్‌హౌజ్, హైదరాబాద్- (7) శ్రీమతి బి. రంజిత, నెం. 9-1-1బి/87, డిఫెన్స్ కాలనీ, లంగర్‌హౌజ్, హైదరాబాద్ -500008, **బకాయి మొత్తం:** రూ. **4,12,76,536/-**+ తేది: 30-06-2015 మరియు 28-07-2015 నుంచి గల వడ్డీతో నెలవారీ వాయిదా మరియు ఖర్చులతో. సంప్రదించు నెం. 040-23328143. **శాఖ: అసెట్ రికవరీ శాఖ, తెలంగాణ జోన్**	పరిశ్రమ భూమి విస్తీర్ణం 1628.89 చ.గజాలు, లేదా 1361.75 చ.మీ. మరియు దానిపై గల కట్టడాలు & షెడ్లు, ఉండేచోటు: ప్లాట్ నెం. 27, సర్వే నెం. 857 భాగం, ఇండస్ట్రీయల్ ఎస్టేట్, మేడ్చల్ గ్రామం & మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, **శ్రీ డి.ఎల్.వి . సుబ్బారావు, తండ్రి శ్రీ చిన్నగాలయ్య** పేరిట యుంది. ఉత్తరం: 12.20 మీ. వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నెం. 25, తూర్పు: 12.20 మీ వెడల్పురోడ్, పడమర: ప్లాట్ నెం. 28 **రిజర్వు ధర: రూ. 1,25,00,000/- ధరావతు: రూ. 13,00,000/-**
13	1) మెసర్స్ ఎస్.కె. ఫుడ్ ప్రొడక్ట్స్, D.No. 5-55/1, దూలపల్లి పారిశ్రామిక ప్రాంతం, కుత్బుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ -500 055. 2) శ్రీ సుధీర్‌కుమార్ సొనాని, H.No. 6-94, సుదర్శన్‌రెడ్డి నగర్, చింతల్, హైదరాబాద్-500 055. 3) శ్రీమతి లత సొనెవన, H.No. 6-94, సుదర్శన్‌రెడ్డి నగర్, చింతల్, హైదరాబాద్-500 055. **బకాయి మొత్తము: రూ.71,51,619.75/-** + సం॥రానికి 13.60 శాతం వంతున వడ్డీతో + 30-03-2016 నుంచి పీనల్ వడ్డీ 2.00 శాతం వంతున మరియు బ్యాంకు మంజూరీ చేసిన వివిధ క్రెడిట్ పద్దులకు సంబంధించి అయిన ఖర్చులతో. సంప్రదించే నెం.లు 040-23328143. **శాఖ: అసెట్ రికవరీ శాఖ, తెలంగాణ జోన్.**	నివాస ఫ్లాట్ నెం. F-103, (సెల్లార్ + జిఎఫ్ + 4 అంతస్తులు) మొదటి అంతస్తు, విస్తీర్ణం 1115 చ.అ. (కామన్ ప్రాంతం, బాల్కనీ & R.C.C. పై కప్పులతో) అవిభక్త భూమి వాటాపై, విస్తీర్ణం 20 చ.గజాలు, 400 చ.గజాలులోది, బి.వి.ఎం. రెసిడెన్సీలో, ప్లాట్ నెం.లు 88 & 89, సర్వే నెం. 331, అమీన్‌పూర్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, పటాన్‌చెరు మండలం, మెదక్ జిల్లా, తెలంగాణ, **శ్రీ ఎస్.సుధీర్‌కుమార్, తండ్రి శ్రీ ఎస్. అనంతము పేరిట** యుండి, మరియు క్రింది విధముగా హద్దులు: ఉత్తరం: బహిరంగం, దక్షిణం: ఫ్లాట్‌నెం. F-102, తూర్పు: వెళ్లే దారి & లిఫ్టు, పడమర: బహిరంగం. **రిజర్వు ధర: రూ. 16,20,000/- ధరావతు: రూ. 2,00,000/-**
14	1) మెసర్స్ ప్రిజం ఇంటర్‌ట్రేడ్ (ఐ) ప్ర.లిమిటెడ్, ఫ్లాట్ A1, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ సాయికార్తీక్ ఎన్‌క్లేవ్, ప్లాట్ నెం. 19, నవీన్ నగర్, 6-3-596/79, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ -500 034, (2) శ్రీ కరసాల వెంకటేశ్వర్లు, ఫ్లాట్ నెం. 203, H.No. 6-3-596/46, వి.ఆర్. కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్ -500 004. (3) శ్రీమతి కరసాల శివపార్వతి, ఫ్లాట్ నెం. 203, H.No. 6-3-596/46, వి.ఆర్. కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్ -500 004. **బకాయి మొత్తము: రూ. 2,83,86,781.53** + 28-12-2015 నుండి నెలవారీగా 14.25 శాతం వంతున వడ్డీ నెలవారీ నగదు, క్రెడిట్ సౌలభ్యం మరియు కాస్టులు మరియు ఖర్చులు మొ. వాటితో సంప్రదించు నెం.లు: 040-23328143. **శాఖ: అసెట్ రికవరీ శాఖ, తెలంగాణ జోన్.**	**షెడ్యూలు ఎ:** నివాస ప్లాటు నెం. A-1, గ్రౌండ్ ఫ్లోర్ (స్టిల్ట్ ఫ్లోర్‌పై) విస్తీర్ణం 1100 చ.అ. UDS 50.00 చ.గజాలతో, ప్లాట్ నెం. 19 లో, ఎంసిహెచ్ నెం. 6-3-596/79/A-1, "శ్రీసాయి కార్తీక్ ఎన్‌క్లేవ్"లో ఉండే చోటు: నవీన్‌నగర్, GHMC సర్కిలు, నెం. 10, ఖైరతాబాద్, హైదరాబాద్ మరియు దిగువ హద్దులు గలవు. **ఉత్తరం:** మెట్లు, కారిడార్, ఫ్లాట్ నెం. A-2, **దక్షిణం:** బహిరంగం, **తూర్పు:** కారిడార్ & బహిరంగం, **పడమర:** బహిరంగం. **రిజర్వు ధర: రూ. 44,30,000/- ధరావతు: రూ. 5,00,000/-**
15	1) శ్రీమతి ఆయేషా బేగం, భర్త శ్రీ మహమ్మద్. మహమ్మద్, హెచ్. నెం. 14-1-129/28/10/ఆర్ఎన్ఆర్ ప్లాట్ నెం. 10, సర్వే నెం. 28, హరి కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, పద్మావతి నగర్, అల్లాపూర్ గ్రామం, బాలానగర్ మండలం, రంగారెడ్డి జిల్లా. 2) శ్రీ మహమ్మద్. మహమ్మద్, తండ్రి మహమ్మద్. గౌజ్, హెచ్.నెం. 14-1-129/28/10/ఆర్ఎన్ఆర్, ప్లాట్ నెం. 10, సర్వే నెం. 28, హరి కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, పద్మావతి నగర్, అల్లాపూర్ గ్రామం, బాలానగర్ మండలం, రంగారెడ్డి జిల్లా. **బకాయి మొత్తం:** రూ. **39,79,180.50** + 24.10.2010 నుంచి నెలవారిగా అదనపు వడ్డీ మరియు కాస్టులు, ఖర్చులు, చార్జీలు మొ॥ వాటితో., సంప్రదించు నెం.లు: 040-23730894, 66636222 **శాఖ: అమీర్‌పేట.**	భూమి విస్తీర్ణం 176 చ. గజాలు (సేల్‌డీడ్ ప్రకారం 216 చ. గజాలు) మరియు నివాస మరియు వ్యాపార భవనం అక్కడ నిర్మించబడింది, మున్సిపల్ నెం. 14-1-129/28/10/ఆర్ఎన్ఆర్, ప్లాట్ నెం. 10 పై, సర్వే నెం. 28, **ఉండేచోటు:** హరి కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, పద్మావతి నగర్, అల్లాపూర్ గ్రామం, బాలానగర్ మండలం, రంగారెడ్డి జిల్లా. టి.ఎస్ మరియు క్రింద విధంగా హద్దులు ఆస్తి: ఉత్తరం: ప్లాట్ నెం. 9, దక్షిణం: 25'-0" వెడల్పు రోడ్, తూర్పు: 40'-0" వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నెం. 11. **రిజర్వు ధర: రూ. 50,57,000/- ధరావతు: రూ. 6,00,000/-**
16	1. శ్రీ కోనేరు సుధీర్‌బాబు తండ్రి శ్రీ కె.పి.రావు, ఫ్లాట్ నెం.55, డ్రీమ్ వ్యాలీ, మనికొండ, హైదరాబాద్-500089. (2) శ్రీ కె.ప్రఫుల్‌ఛంద్ర తండ్రి కె.సుధీర్‌బాబు, ఫ్లాట్ నెం.55, డ్రీమ్ వ్యాలీ, మనికొండ, హైదరాబాద్-500089. (3) శ్రీమతి నిరుపమ కోనేరు భర్త కె.సుధీర్‌బాబు, ఫ్లాట్ నెం.55, డ్రీమ్ వ్యాలీ, మనికొండ, హైదరాబాద్-500089. (4) కుమారి ప్రవల్లిక కోనేరు, తండ్రి కె.సుధీర్‌బాబు, ఫ్లాట్ నెం.55, డ్రీమ్ వ్యాలీ, మనికొండ, హైదరాబాద్-500089. **బకాయి మొత్తం:** రూ. **74,90,606/-** + నెలవారీగా సంవత్సరానికి 11.05 శాతం వంతున వడ్డీతో 11-04-2017 తేదీ నుంచి మరియు కాస్టులు, ఖర్చులు, చార్జీలు మొ.వాటితో. సంప్రదించు నెం.లు 040-23730894/66636222. **శాఖ: అమీర్‌పేట**	**షెడ్యూలు ఎ:** ఆఫీసు స్థలం నెం.8ఎ, 3వ అంతస్తులో బాగా నిర్మిత ప్రాంతం 1000 చ.అ.లలో, భూమి అవిభక్త వాటా 31 చ.గజాలుతో లేదా 26 చ.మీటర్లతో మరియు పార్కింగ్ స్థలం నెం.1117 బిసి, విస్తీర్ణం 160 చ.అ.లలో, కాంప్లెక్స్‌లో, ఉండేచోటు: ఆవరణ నెం.6-3-1093లో, సోమాజిగూడ, హైదరాబాద్‌లో. భూమి విస్తీర్ణం: 5286 చ.గజాలులో అనగా 4419 చ.మీటర్లతో సమానమైనది. మరియు హద్దులు: ఉత్తరం: ఆఫీసు 8బి, దక్షిణం: బహిరంగం, తూర్పు: ఆఫీసు నెం.4, పడమర: బహిరంగం. **రిజర్వు ధర: రూ. 52,50,000/- ధరావతు: రూ. 6,00,000/-** **షెడ్యూలు బి:** ఆఫీసు స్థలం నెం.8బి, 3వ అంతస్తులో, బాగా నిర్మిత ఏరియా 1000 చ.అ.లలో భూమి అవిభక్త వాటా 31 చ.గజాలు లేదా 26 చ.మీటర్లతో మరియు పార్కింగ్ స్థలం నెం: 1117బిసి, విస్తీర్ణం 160 చ.అ.లలో, కాంప్లెక్స్‌లో, **ఉండేచోటు:** ఆవరణ నెం.6-3-1093, సోమాజిగూడ, హైదరాబాద్‌లో. భూమి విస్తీర్ణం: 5286 చ.గజాలు అనగా 4419 చ.మీటర్లకు సమానం అయినది మరియు హద్దులు: ఉత్తరం: ఆఫీసు నెం.7, దక్షిణం: ఆఫీసు నెం.7ఎ, తూర్పు: ఆఫీసు నెం.8ఎ, పడమర: బహిరంగం. **రిజర్వు ధర: రూ. 52,50,000/- ధరావతు: రూ. 6,00,000/-**
17	మెసర్స్ ఎస్ఎల్‌జి ఇంజనీర్స్, యజమాని ప్రాతినిధ్యం ద్వారా. శ్రీ సైకం సంజీవ్‌రెడ్డి, ఎస్-41, మెయిన్‌రోడ్, భాగ్‌లింగంపల్లి, హైదరాబాద్-500044. (2) శ్రీ సైకం సంజీవరెడ్డి యజమాని: మెసర్స్ ఎస్ఎల్‌జి ఇంజనీర్స్, హెచ్.నెం.2-3-372, రోడ్ నెం.19, కో-ఆపరేటివ్ బ్యాంక్ కాలనీ, నాగోల్, హైదరాబాద్ (3) శ్రీమతి మదితాటి శకుంతల, 2-3-372, రోడ్ నెం.19, కో-ఆపరేటివ్ బ్యాంకు కాలనీ, నాగోల్, హైదరాబాద్-500068. **బకాయి మొత్తం:** రూ. **96,69,360.58/-** + 01.04.2016 నుంచి నెలవారిగా గల వడ్డీతో మరియు ఖర్చులతో. సంప్రదించు నెం.27568657. **శాఖ: కాచిగూడా.**	ఫ్లాట్ అంతా, నెం.12, ప్లింత్ ఏరియా 811-77 చ.అ.లు, 3వ అంతస్తు, బ్లాక్ నెం.14, HIG-II, ఫేజ్-IV, భూమితో విస్తీర్ణం 44.10 చ.గజాలు, మున్సిపల్ నెం.1-8-1/బి14/ఎఫ్12, భాగ్‌లింగంపల్లి, హైదరాబాద్, హద్దులు: ఉత్తరం: బహిరంగం/30'0" వెడల్పు రోడ్, దక్షిణం: బహిరంగం/30'-0" వెడల్పు రోడ్, తూర్పు: బహిరంగం/60'-0" వెడల్పు రోడ్, పడమర: బ్లాక్ నెం.14/ఫ్లాట్ నెం.10. **రిజర్వు ధర: రూ. 26,80,000/- ధరావతు: రూ. 3,00,000/-**
18	1) శ్రీ గొల్లప్రోలు వెంకటేష్, ప్లాట్ నెం.35&36, శ్రీనివాస రెసిడెన్సీ, వినాయక్‌నగర్ కాలనీ, హఫీజ్‌పేట, హైదరాబాద్-500049. (2) శ్రీమతి గొల్లప్రోలు హైమ, ప్లాట్ నెం.35&36, శ్రీనివాస రెసిడెన్సీ, వినాయక్‌నగర్ కాలనీ, హఫీజ్‌పేట, హైదరాబాద్-500049. **బకాయి మొత్తం:** రూ. **28,93,688/-** + 01-07-2016 నుంచి నెలవారీగా సంవత్సరానికి 11.70 శాతం వంతున వడ్డీతో మరియు కాస్టులు, ఖర్చులు, చార్జీలు మొ.వాటితో., సంప్రదించు నెం.లు. 040-23520799/23510621, **శాఖ: మెహిదీపట్నం.**	నివాస గృహం, మొదటి అంతస్తులో, నిర్మిత ప్రాంతం 1930 చ.అ.లు, కామన్ ఏరియాతో, సౌకర్యాలు, సేవలుతో, భూమి అవిభక్త వాటా విస్తీర్ణం 91-25 చ.గజాలు (మొత్తం విస్తీర్ణం 365.00 చ.గజాలుతో) ప్లాట్ నెం.లు 35&36లో, స.నెం.99 (భాగం)లో, "వినాయకనగర్"గా పిలువబడేది, **ఉండే చోటు:** హఫీజ్ పేట గ్రామం, శేరిలింగంపల్లి మండలం, జి.హెచ్.ఎం.సి. క్రింద, శేరిలింగంపల్లి సర్కిలు, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, **శ్రీ గొల్లప్రోలు వెంకటేష్** పేరిటయున్నది మరియు భూమి, భవనాలకు హద్దులు: ఉత్తరం: 30 అ.ల వెడల్పు రోడ్, మెట్లు, దక్షిణం: 30 అ.ల వెడల్పు రోడ్/బహిరంగం, తూర్పు: 40 అ.ల. వెడల్పు రోడ్/బహిరంగం, పడమర: ప్లాట్ నెం.49/బహిరంగం. **రిజర్వు ధర: రూ. 60,86,000/- ధరావతు: రూ. 7,00,000/-**

(మిగతా 8వ పేజీలో)

శంషాబాద్ మార్కెట్‌లో కూరగాయల ధరలు

శంషాబాద్: శంషాబాద్ మార్కెట్‌లో గురువారం నాటి కూరగాయల ధరలు కిలో ...టమాట 40, ఆలుగడ్డ 25, బెండకాయ 35, దొండకాయ 20, దోసకాయ 20, పొట్లకాయ 25, సొరకాయ 25, చిక్కుడు 35, గోకరకాయ 30, వంకాయ తెల్లది 35, నల్లది 25, క్యాప్సికం 30, క్యారెట్ 25, క్యాలీఫ్లవర్ 30, ముల్లంగి 30, పచ్చిమిర్చి 45, ములక్కాడ 20, ఉల్లిగడ్డలు 25, బీర్నీసు 30, చామగడ్డ 35, కందగడ్డ 30.

రాజేంద్రనగర్

జీఎస్టీపై అవగాహన పెంచుకోవాలి



కార్యాలయం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

రాజేంద్రనగర్: జీఎస్టీ విషయంలో ఎలాంటి సందిగ్ధత లేకుండా వ్యాపారులు అవగాహన పెంచుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. జీఎస్టీలో వ్యాపారులకు ఇబ్బందులు లేకుండా శ్రీజ కమ్యూనికేషన్స్ పేరుతో కాటేదాన్‌లో ఏర్పాటు చేసిన జీఎస్టీ సలహా, సహాయకేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...వ్యాపారులకు జీఎస్టీపై కనీస అవగాహన లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తమకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఇలాంటి కేంద్రాలు ఉపయోగపడతాయని అన్నారు. జీఎస్టీ నమోదు, జీఎస్టీ ఈ రిజిస్ట్రేషన్ క్రియేషన్స్, జీఎస్టీ రిటర్న్స్ తదితరుల సేవలు ఇక్కడ అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. నర్సింగ్‌గౌడ్, బుచ్చయ్యగుప్త, గట్టయ్య, లక్ష్మయ్య, విజయ్‌కుమార్, అశోక్‌సాగర్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలిసి సాగితే..

- రోడ్లు, మురుగు తదితర సమస్యలపై చర్చ
- గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష
- సమన్వయ కమిటీ సమావేశంలో పలు నిర్ణయాలు

కలదు పరిష్కారం

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే:

అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయడం ద్వారా పలు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమిషనర్ విజయలక్ష్మి అన్నారు. గురువారం సర్కిల్ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో కలిసి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలో పలు సమస్యల పరిష్కారంపై అధికారులు చర్చించారు. చింతల్‌మెట్ నుంచి కిషన్‌బాగ్ వెళ్లే ప్రధాన రహదారిని రూ. 1.50కోట్లతో అధికారులు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పనులు ప్రారంభం దశలో ఉన్నాయి. ఈ దారిని విస్తరించడానికి అధికారులు నిర్ణయించారు. అయితే ఈ దారి పొడవునా విద్యుత్ స్తంభాలు రోడ్డుపైనే ఉన్నాయని ఇంజినీరింగ్ విభాగం ఈఈ లచ్చిరాం విద్యుత్ అధికారుల దృష్టికి తెచ్చారు. అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తే తొలగింపునకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి ట్రాఫిక్ పోలీసులు సహకరించాలని సర్కిల్ అధికారులు కోరారు. నిర్మాణ సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వారు అభిప్రాయపడ్డారు. అయితే సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తిచేయాలని ట్రాఫిక్ పోలీసులు అధికారులకు సూచించారు. సర్కిల్లో జరుగుతున్న రూ. 314కోట్ల పనులలో భాగంగా డ్రైనేజీ పనులపై జలమండలి ప్రాజెక్టు విభాగం అధికారులతో చర్చించారు. ప్రధానంగా ఉప్పర్‌పల్లిలోని బీఎన్ఆర్ అపార్ట్‌మెంట్ ముందు డ్రైనేజీ పెద్ద ఎత్తున నిలుస్తోందని అధికారులు జలమండలి ప్రాజెక్టు విభాగం అధికారులకు తెలిపారు. ఇదో పెద్ద సమస్యగా మారిందని పేర్కొన్నారు. ఇక్కడ పైపులైన్ నిర్మాణానికి ఓ ప్రైవేటు స్థలం యజమాని అధికారులను అడ్డుకుంటున్న సంగతి తెలిసిందే. అయితే గతంలో అధికారులు సదరు యజమానితో మాట్లాడినా ప్రయోజనం లేకుండా పోయింది. కోర్టు అధికారులకు అనుకూలంగా వ్యవహరించినా పనులు పూర్తిచేయడంలో విఫలమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై చర్చించిన అధికారులు పనులు ప్రారంభించాలని ఓ నిర్ణయానికి వచ్చారు. వెంటనే ఆర్డీవో సహకారంతో బీఎన్ఆర్ అపార్ట్‌మెంట్ ముందు నుంచి ఖాళీ స్థలంలో పైపులైన్లు నిర్మించడానికి జలమండలి ప్రాజెక్టు అధికారులు చర్యలు తీసుకోవాలని సర్కిల్ డీసీ విజయలక్ష్మి అన్నారు. అయితే అధికారులు ఆర్డీవో సహకరిస్తే చర్యలు చేపడతామని వివరించారు. గతంలోనే పనులు ప్రారంభించాలని చెప్పినా ఇంకా ప్రారంభించలేదని సంబంధిత రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు.



వివిధ విభాగాల అధికారులతో సమీక్షిస్తున్న డీసీ విజయలక్ష్మి

గణేష్ ఉత్సవాల వరకు రోడ్లు బాగుండాలి..

గణేష్ నవరాత్రి ఉత్సవాలు సమీపిస్తున్న తరుణంలో సర్కిల్లో రహదారుల నిర్మాణాన్ని పూర్తి చేయాలని మైలార్‌దేవ్‌పల్లి, రాజేంద్రనగర్ పోలీసులు అధికారులను కోరారు. గణేష్ ఉత్సవాలలో భాగంగా నిమజ్జనం రోజు ఊరేగింపు సజావుగా సాగాలంటే రోడ్లు బాగుండాలని అన్నారు. ప్రధానంగా కొన్ని ప్రాంతాలలో దారుణంగా ఉన్నాయని, ఊరేగింపు వెళ్లే ప్రాంతాల వివరాలను పోలీసులు అధికారులకు వివరించారు. ఆయా ప్రాంతాల్లో రోడ్ల సమస్యలు లేకుండా చూడాలని కోరారు. అలాగే నిమజ్జనం రోజు ఎక్కడా విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా చూడాలని ట్రాన్స్‌కో అధికారులకు సూచించారు. వీధిదీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఆయా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని డీసీ అన్నారు.

చాలాకాలం తరువాత సమీక్ష

సమన్వయ సమావేశాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాల్సి ఉన్నా అధికారులు గత రెండు నెలలుగా నిర్వహించలేదు. గతంలో సమావేశాలు నిర్వహించినా చర్చించిన పలు సమస్యల పరిష్కారానికి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారనేది ప్రశ్నార్థకంగా మారింది. సమన్వయ సమావేశం ముగిసిన తరువాత మళ్లీ అధికారుల మధ్య ఎలాంటి సమన్వయం ఉండటంలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఒక విభాగం అధికారులు ఫిర్యాదు చేస్తే మరో విభాగం అధికారులు అసలు పట్టించుకోవడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. సమన్వయంతో పనిచేసినప్పుడే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

'విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు'



దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహిస్తున్న ఏబీవీపీ నేతలు, విద్యార్థులు

శంషాబాద్, న్యూస్‌టుడే: ఏబీవీపీ కార్యకర్తలపై పోలీసుల లాఠీఛార్జికి నిరసనగా ఆ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. గురువారం శంషాబాద్‌లో కళాశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించిన ఏబీవీపీ కార్యకర్తలు అంబేడ్కర్ చౌరస్తాలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ లీగల్ సెల్ సలహాదారు మహేందర్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలపై బుధవారం కలెక్టరేట్ ముట్టడిలో భాగంగా ఏబీవీపీ కార్యకర్తలపై పోలీసులు దాడి చేశారని, అందుకు నిరసనగా కళాశాలల బంద్ నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యార్థుల త్యాగాలను మరిచిపోయి లాఠీఛార్జీలు చేయించడం సమంజసం కాదన్నారు. తెలంగాణలో విద్యారంగం నిర్వీర్యం అవుతుందని అన్నారు. రవీందర్, మనోహర్‌రెడ్డి, హరీష్, పవన్, అంబిక తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌లో విద్యార్థులు ముందుండాలి



పిచ్చి మొక్కలను తొలగిస్తున్న విద్యార్థినులు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ కళాశాల ఆవరణలోని పలు ప్రాంతాల్లో పిచ్చి మొక్కలను తొలగించారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చాలా ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని అన్నారు. కళాశాల ఆవరణలో పచ్చదనం పరిశుభ్రతను పెంపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ రాజేశ్వర్‌నాయక్, డా. రహమాన్, డా. లావణ్య, డా. పద్మజ, డా. గౌరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా రోడ్ల తవ్వకం!

శంషాబాద్ గ్రామీణ: కోట్ల విలువైన ప్రజాధనంతో నిర్మించిన సీసీ రహదారులను ఎడాపెడా ధ్వంసం చేయడం మండల పరిధిలో సర్వసాధారణంగా మారింది. మంచి నీటి నల్లాలు, మురుగు కాలువల పైపులైన్ల కోసం బస్తీ, కాలనీవాసులు ఇష్టారాజ్యంగా తవ్వేస్తుంటే, అంతర్జాలం, భగీరథ, మంచి నీటి పైపులు, ఇతరత్ర పనుల కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సీసీ, తారురోడ్లను ధ్వంసం చేస్తున్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఏ నిర్మాణాన్నైనా ధ్వంసం చేయాలంటే సంబంధిత ఉన్నతాధికారుల నుంచి అనుమతి తీసుకోవాలి. పనులు పూర్తయిన వెంటనే తవ్విన రోడ్లను పునర్నిర్మించాల్సిన బాధ్యత తవ్విన వారిపైనే ఉంటుంది. అయితే అలా చేస్తే సమయంతో పాటు ఖర్చుతో కూడిన పని కావడంతో క్షేత్ర స్థాయి సిబ్బందితో కుమ్మక్కై కొంతమంది తమ పనుల కోసం రోడ్లను తవ్వేసి పనులు పూర్తయ్యాక పట్టించుకోవడం లేదు. దీంతో అంతర్గత సీసీ రోడ్లు, తారు రోడ్లు అధ్వానంగా మారుతున్నాయి. ప్రభుత్వం రోడ్ల కోసం వెచ్చిస్తున్న నిధులు మూణ్నాళ్లకే బూడిదలో పోసిన పన్నీరవుతుంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి అనుమతి లేకుండా రోడ్లను తవ్వే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.



పెద్దషాపూర్‌లో సీసీ రోడ్డును యంత్రంతో తవ్వుతున్న సిబ్బంది

ప్రభుత్వ కళాశాలలో స్వాగతోత్సవం నేడు

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: రాజేంద్రనగర్ ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం స్వాగతోత్సవం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు తెలిపారు. జూనియర్ కళాశాలలో ఉదయం 10గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతోందని అన్నారు. ముఖ్యఅతిథిగా రాచకొండ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ మల్లారెడ్డి పాల్గొంటారని అన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం



శిబిరంలో రక్తదానం చేస్తున్న స్థానికులు, సర్పంచి

మణికొండ: ప్రమాదాల్లో గాయపడిన వారిని ఆదుకునేందుకు అవసరమైన రక్తనిల్వలు సమకూర్చేందుకు ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని మణికొండ గ్రామ సర్పంచి కె. నరేందర్‌రెడ్డి కోరారు. గురువారం మణికొండలో ఆయన పుట్టిన రోజు పురస్కరించుకొని తలసీమియా వ్యాధిగ్రస్తులకు రక్తం అందించేందుకు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రక్తదానం చేశారు. అనంతరం మణికొండ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచి కేక్ కట్ చేశారు. పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, కాలనీల అధ్యక్షులు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీటీసీ రాఘవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటశివయ్య, శ్రీనివాస్, రవి, సీతారామ్‌దాస్, రూప ఉన్నారు.

రాజేంద్రనగర్

పంచవటిలో రామాలయానికి శంకుస్థాపన 13న

మణికొండ: మణికొండ గ్రామ పరిధిలోని పంచవటి-సాయిలక్ష్మికాలనీలో శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి 13వ తేదీన శంకుస్థాపన జరుగుతుందని కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు, మహేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు తదితరులు హాజరుకానున్నారని వెల్లడించారు.

వాహనాలు నిలిపేదిక్కడా..?

- రోడ్లపై ఇష్టారీతిన పార్కింగ్..
- పట్టించుకోని అధికారులు



శంషాబాద్ ఆర్టీసీ కాంప్లెక్స్ ముందు నిలిపి ఉంచిన వాహనాలు

శంషాబాద్, న్యూస్‌టుడే

శంషాబాద్ మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్ రోడ్డు, విమానాశ్రయ రహదారి, తహసీల్దార్ కార్యాలయ మార్గం ఇలా ఎక్కడ చూసినా ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతూ ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు. రహదారులపై ఇష్టారాజ్యంగా వాహనాలు నిలుపుతున్నా పట్టించుకొనే వారు లేకపోవడంతో నానాటికీ సమస్య తీవ్రమవుతోందని స్థానికులు వాపోతున్నారు. ఉదయం 9 గంటల నుంచే ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య మొదలవుతుంది. శంషాబాద్ విమానాశ్రయానికి నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని, అయినా ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నూతనంగా వెలుస్తున్న హోటళ్లు, దుకాణ సముదాయాలతో అన్ని మార్గాల్లో రద్దీ సర్వసాధారణమైంది. అంతేకాకుండా ఆయా దుకాణసముదాయాల ముందు వాహనాలు నిలిపేందుకు స్థలం లేకపోవడంతో అక్కడికి వచ్చే వారు తమ వాహనాలను రోడ్డుపైనే నిలుపుతున్నారు. దీంతో ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించే వారు. బస్టాండ్‌కు వచ్చే వారు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. రహదారుల వెంట వాహనాలు నిలుపుతుండడంతో పాటు రోడ్లు కూడా అధ్వానంగా మారడంతో వాహనదారులు ప్రత్యక్ష నరకం చూడాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇప్పటికైన ట్రాఫిక్ పోలీసులు ఆయా మార్గాల్లో రోడ్లపై వాహనాలు నిలపకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

అన్ని ప్రాజెక్టులను పూర్తి చేయడమే లక్ష్యం


సభకు తరలివెళ్తున్న నాయకులు

ఉద్యోగ అవకాశం: 2. అకౌంటెంట్స్, 5 మేనేజర్స్, Age: 25-30, విద్య: డిగ్రీ- ఆపైన, Bike- Must, 2 ఆఫీస్‌బాయ్స్, M.S ఎస్టేట్, మియాపూర్ Ph: 9030095027

కొండాపూర్‌లోని కొత్తగా ప్రారంభం కాబోతున్న హోటల్‌కి (రెస్టారెంట్‌కి) రిసెప్షనిస్ట్ (F- యంగ్ & టాలెంటెడ్) & M/F అకౌంటెంట్ స్టివార్డ్స్, కెప్టెన్స్, దోశ మాస్టర్లు, రుబ్బింగ్ మాస్టర్లు, అసిస్టెంట్ కుక్‌లు, స్టాల్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. సంప్ర: 8686146906

లేడీస్ టికిలి డిజైన్, ప్యాకింగ్‌చేసి రోజు రూ॥1100/- సంపాదించుకోవచ్చు (హోం డెలివిరి) ధనశ్రీ నాంపల్లి ✆ 9030444383, 9704086431.

Wanted PRO's రోజుకు 4గంటలు కష్టపడి నెలకు @ 36,000 సంపాదించుకొనే అవకాశం & క్షుణ్ణంగా మాట్లాడగలిగే ఇద్దరు లేడి రిసెప్షనిస్టులు కావలెను. ✆ 8309355837

మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్స్ లోకల్ & అవుట్‌స్టేషన్‌కై కావలెను. Q: డిగ్రీ, ఏజ్: 30 Y లోపు, సాలరీ: 10-12 వేలు. వెహికిల్ తప్పనిసరి. సంప్ర: 41.5, అమృత ఎస్టేట్స్, హిమాయత్‌నగర్. 9133488800

సెక్యూరిటి గార్డ్స్, స్కూలు ఆయాలు & ఆఫీస్ బాయ్స్ 35 సం॥లోపు గల వారు కావలెను. కూకట్‌పల్లి, మల్కాజిగిరి ఏరియాలలో పనిచేయుటకు కావలెను. ESI+PF, ✆ 8977290007/ 9030143545

ప్రముఖ రియల్ ఎస్టేట్ కం॥లో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ మరియు టెలికాలర్స్ (F) కావలెను. మంచి జీతం+వసతి సౌకర్యం కలదు. ✆ 9885179804

HYD 5 స్టార్ హోటల్‌లో పనిచేయుటకు హెల్పర్స్, సర్వీస్ బాయ్స్ కావలెను. జీతం: 6వే- 12వేలు. Age: 18-25 రూం+ మీల్స్ ఫ్రీ. బస్‌పాస్ ఫ్రీ. ✆ 9581678034/ 8639879970

మాదాపూర్‌లో ఇంటివద్ద ఉ॥ 6.30 గం॥ - సా॥ 5 గం॥ వరకు పనిచేయుటకు ఆడ పనిమనిషి కావలెను. పరిసర ప్రాంతాలవారికి ప్రాధాన్యత. వ: 30 సం॥లోపు, మంచి జీతం. ✆ 9963038315/ 7997097788

ప్రముఖ రెడీమేడ్ మ్యాన్‌ఫాక్చరింగ్ కంపెనీ కొరకు ఆపరేటర్స్ 20 No's, క్వాలిటీ కంట్రోలర్స్ -2, టెక్నీషియన్స్ -2 కావలెను. ఉచిత వసతి కలదు. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 90307 52911.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ యందు మార్కెటింగ్ కొరకు అసోసియేట్స్, లీడర్స్ M/F అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ✆ 9603789518/ 9515601806

కూకట్‌పల్లి గోకుల్ ప్లాట్స్ ఏరియాలో మా SPRIHA కలెక్షన్స్ యూనిట్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన టైలర్స్ కావలెను. 9603871926/ 9010859391

లేడిస్ హాస్టల్‌లో వంట చేయుటకు వంట మనుషులు కావలెను. ఉచిత వసతి+ భోజనం సౌకర్యం కలదు. హిమాయత్‌నగర్ Contact: 9182415117

రెమిడి హాస్పిటల్స్, కూకట్‌పల్లి క్యాంటిన్‌లో పనిచేయుటకు వంట మనిషి మరియు స్టీవార్డ్ కావలెను. వివరాలకు హాస్పిటల్‌లో సంప్రదించగలరు. Ph: 040- 41418787

10th-డిగ్రి పాస్/ఫెయిల్ అయిన నిరుద్యోగ యువతి/యువకులుకు కంప్యూటర్స్, స్పోకెన్‌ఇంగ్లీష్‌లో 45రో॥ శిక్షణతో పాటు ఉద్యోగవకాశం. కల్పించబడును ✆ 9491990316

ప్రముఖ బిజినెస్ ఛానెల్ లో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ టీమ్‌లీడర్స్, మెనేజర్స్, ట్రైనిన్యూస్‌రీడర్స్, రిపోర్టర్స్, కావలెను ✆ 9949580826/ 040-48536869

రంగారెడ్డిజిల్లా ఇబ్రహింపట్నంలో గల టిఫెన్ సెంటర్‌కు ఇడ్లి, పూరి చేయు అసిస్టెంట్ మాస్టర్ కావలెను. & గర్ల్స్ హాస్టల్‌కు ఆడమనిషి కావలెను. భార్యభర్తలకు ప్రాధాన్యత ✆ 9640140430/ 8142754356

5 స్టార్ హోటల్ డైలీపేమెంట్ క్యాటరింగ్ బాయ్స్ P:400/- F:700/- గర్ల్స్ P:400/- F:1400/- రూం + మీల్స్ ఫ్రీ, సెక్యూరిటిగార్డ్స్, హౌస్‌కీపింగ్ (6000/- 15000/-) ✆ 9666846298/ 7330753758

ప్రముఖ కార్పొరేట్ సంస్థ KMR రియల్టర్స్‌కు మార్కెటింగ్ మేనేజర్స్ ఎగ్జిక్యూటివ్స్, టీం లీడర్స్, BDOS కావలెను. ఇంటర్, డిగ్రీ, జీతం+ కమిషన్. ✆ 9963381439

హౌస్‌కీపింగ్ బాయ్స్ & గర్ల్స్ సూపర్‌వైజర్స్, నానక్‌రాంగూడలో కా॥. సె॥గార్డ్స్, సూ॥వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్ కూకట్‌పల్లి డైమండ్ ప్యాంట్‌లో ✆ 7337354943, 7337354945.

ప్రముఖ కార్పొరేట్‌సంస్థలో పనిచేయుటకు Excel, Tally Exp గల Data Entry ఆపరేటర్స్ కావలెను. 10am to 5pm సంప్ర: ✆ 7995550683 / 9177776207

రియల్‌కంపెనీకి డైరెక్ట్ పోజిషన్స్ కొరకు టీమ్‌లీడర్లు, ఆఫీసర్స్, మేనేజర్స్, లేడి టెలికాలర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఏదైనా మార్కెటింగ్ రంగంలో అనుభవం ఉన్నవారు ✆ 8121333347

MARKETING / SALES

Walk-in Interviews Sales Exec/ Team Leaders (M/f) (10 No.s) 1 to 5 Yrs Exp. With Graduate/ MBA With Good Communication & Computer Skills. Interviews on 11, 12 & 13 Aug 2017 Between 11 am - 4pm at "AJASRA Homes Pvt Ltd," Miyapur ✆ 040-64616164/ 040-23040027

Wanted Marketing Executive & Tele Callers (M/F) for Fortune Butterfly City at Attapur Excellent Income Opportunity, Salary & Incentives ✆ 9912389555/ 8106667888

Wanted Marketing Executives for Ayurvedic & Herbal Company. Qly: Inter/ Degree, Exp.2-3yrs in Ayurvedic Field, Fixed Salary+Incetives & Petrole ✆ 9100988111

యాదగిరిగుట్ట HMDA మా నూతనవెంచర్‌లో మార్కెటింగ్‌కు టీంలీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ M/F, Rtd/Pvt. గృహిణులకు ఆదాయం. హబ్సిగూడ.✆ 8008152222/ 9849311600.

FACULTY / TEACHERS

Wanted Exp Teachers for V111-X BIO-Science, English P/F. * Sai G.H.S, Haripuri, SRK.Puram, Nr, L.B.Nagar. ✆ 9849668825/9989958031.

Wanted Teachers: Pre-Primary, Primary Hindi, Higher English, Hindi. Good Salary, Kondapur, Hi-Techcity. 9849831548, 9618177411

Wanted Teachers to Teach for Eng, Maths, Biology for 1st to 10th and Nursery, LKG & UKG. Uppal.✆ 8790455556/ 8639976637

Wanted P.G/ Trained Experienced Teachers to Handle 6th to 10th English, Physics & III to V English, Science, Social & Computer Subjects. Also Wanted Exp-PET, # Sri Sairam High School, V.V.Nagar, Borabanda. 9100921412/ 040- 65354338

Wanted Faculty - English, Botany & Chemistry. Appollo Institute of Agriculture Vanasthalipuram, Hyd. Accountent ✆: 9100921272/ 73.

Wanted Teachers for Social & English Up to 7th Standard & Primary Teachers for All Subjects & Clerks, Contact Immediately Swamy Dayanand High School, Behind Prajay Apartments, Bagh Amberpet, Hyd-13. Ph: 9246506394/ 7993570522

Wanted PG/ Trained Faculty to Teach Hindi For Primary and Maths & Computer Science for High School Classes # S.S.R. Group of Schools, NBT Nagar, Road No.12, Banjara Hills ✆ 9290106299

Required Faculty: Physics & Sanskrit. (Inter & Deg.) Sai Chaitanya Jr. & Deg College, NCL Colony, Kompally. 9000457664/ 7286037226

Wanted Trained Graduate/ Post Graduate Lady Teachers to Teach Maths & hindi for III-V Classes Pay Rs: 10,500/- Cont: Immediately with Biodata Between 10A.M & 2P.M. ★Cambridge High School, Opp: Sultan Bazaar Police Station, Badichowdi, Hyd. ✆ 040-65546429/ 24651243

DRIVERS

Wanted Driver with Badge Number 12 Hrs Duty 15k Salary with Incentive's No Target (For Company & OLA/ UBER) Call: 9030016119/ 15

Wanted Drivers for Cabindians with/ without Badge Number, Minimum 3 Years Experience in Cab Services ✆ 9581893229

Wanted One Tata Ace Driver for Agarbathi Agency in Sec'bad. Licence with Badge No. must. Cont: 9849630574/ 9666448211.

స్కూల్ బస్/ కారు నడుపుటకు డ్రైవర్ కావలెను. అనుభవమును బట్టి జీతము ఇవ్వబడును. K.C. High School, ఎల్లమ్మబండ, Opp. KPHB కాలనీ, ✆ 96189- 41525

కేవలం Rs.30,000 డిపాజిట్ కట్టి UBERలో కారు యజమాని అవ్వండి. వెంటనే 040-39594688 పై కాల్ చేయండి.

Lynk లాజిస్టిక్స్ - టాటాఏస్/ సూపర్ఏస్/ పిఅగ్గోఆపే/ దోస్త్ ఓనర్లకు శుభవార్త. మీ బండిని మాతో అటాచ్‌చేసి రూ॥ 45,000/- వరకు సంపాదించండి. సంప్ర: 04466391555

RTC Hire బస్సు నడుపుటకు హెవిలైసెన్స్ ఉన్న డ్రైవర్స్ కావలెను జీతం: 15 రోజులు 13,500/- & ఇన్‌సెంటివ్స్, మియాపూర్, చందానగర్ వారికి ప్రాదాన్యత ✆ 8317685540

స్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజి (నాదర్‌గుల్) బస్సులు నడుపుటకు హెవీ లైసెన్స్, బ్యాడ్జ్ నంబర్ గల డ్రైవర్లు కావలెను. IDPL, JNTU, మెహిదిపట్నం వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. P/F, ESI, భోజన సదుపాయములు కలవు. Ph: 9392119522/ 9966631090.

డ్రైవర్లు:- స్కూల్ నడుపుటయందు అనుభవం కలిగి హెవీ లైసెన్స్ కలిగిన డ్రైవర్లు మరియు క్లీనర్లు కావలెను. శ్రీ సాయిరాం హైస్కూల్, శ్రీకృష్ణానగర్, యూసుఫ్‌గూడ. Ph: 8498918000/ 8498917000

హైదరాబాద్ I.T. కంపెనీలో పని చేయుటకు హెవీ/ బ్యాచ్ లైసెన్స్ కల్గిన డ్రైవర్లు కావలెను. జీతం:15000/- + OT డే డ్యూటి కలదు. ✆ 9121625607

OLA, UBERలో పనిచేయుటకు బ్యాడ్జి నెంబర్ గల డ్రైవర్స్ కావలెను. నాగోల్, L.B.నగర్ వారికి ప్రాధాన్యత. Ph: 7013595669

డ్రైవరు, LMV లైసెన్స్ మరియు 4-5 సంవత్సరాల అనుభవం కలిగి అమీర్‌పేట వద్ద పనిచేయుటకు ఆసక్తి కల బ్యాచిలర్స్‌కు నేడు, రేపు ఉ. 11 గం. నుండి సా. 6 గం.ల వరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు కలవు. మంచి జీతము, ఉచిత వసతి. సంప్ర: 9989223319

ACCOUNTING

Get GST Classes along with Advance Tally.ERP9/ MS Office @ 50% Dis. with Job Screening & Free Placements. 8121465380.

Wanted Accounts Exeu. (B.Com) Expert In MS Off. & Tally Exp. 3 Yrs 2) Female B.Sc Comp. With 3 Yrs Exp. In MS Off, Ayyappa Infra Projects (P) Ltd. Somajiguda. ✆ 7680029895

Wanted Accountants At New Nallakunta & Kukatpally. Local Residents Preferred. Exp in Accounts Packages. ✆ 27552232/ 40156547/ 9299008929. Viswa Bharathi Maccs Ltd.

MEDICAL

Physiotherapists (F/M) with clinical exp for full time job at somajiguda, Hyd. accuphysiorehab@gmail.com ✆ 9160548838/ 8919146332.

Wanted Exp. BAMS, M.D Doctors in A.S.Rao Nagar, Vanasthalipuram Ayurvedic Stores, Age: Below 50 Yrs, Good Salary ✆ 9100988111

Wanted Staff Nurse/ANM for Multi Speciality Clinic @ Miyapur. Salary: 8k-10k. Exp: 2-3years Cont: ✆ 9701262673 / 9160483484

SECURITY GUARDS

Wanted Operation Manager, Marketing Managers, Training Officer. Exp.Min.3 Yrs. Above Good Communication Skills Ph: 8501056160/ 9030556464

సెక్యూరిటీగార్డ్స్ & Gunmen కావలెను. గార్డ్స్ జీతం: 11,000/- & గన్‌మెన్ జీతం: 20,000/- & ఆపైన ఫ్రీ ఫుడ్ కలదు. ✆ 9966682926/ 9949182267.

TELECOM SERVICES

Wanted Field Executives With Bike(M) Telecallers(M/F) For AIR-TEL Sim Delivery Cnct: 8790895111 & 9652593971

TOURS & TRAVELS

శిరిడి, కొల్హాపూర్+ 5 జ్యోతిర్లింగాలతో ఆగస్టు 11న 21 క్షేత్రాల మహారాష్ట్ర యాత్ర సెప్టెంబర్ 4, 15న కావేరి పుష్కరయాత్రలు సెప్టెంబర్ 26న 5 రో॥ పూరి యాత్ర. లక్ష్మీటూర్స్ ✆ 98662 46466.

కావేరి పుష్కరాలు Sep-13-23, 2 రాత్రిలు, 3 పగలు, అన్ని వసతులతో 9,250/7,250/- ఒక్క మనిషికి, పుష్కర స్థానం శ్రీరంగపట్నం , కర్ణాటక Ph: 9494873377/ 9494723377

కావేరిపుష్కరాలు, శ్రీరంగం, మైసూర్, శృంగేరి, గోకర్ణం,మూకాంబిక 7 రో॥ 7200/-10-9 & 15-9 ★ కాశిమినిటూర్,కాశి,ప్రయాగ. 3రో॥ వ॥ భో॥ 3000/- sep-4 సత్యసాయి సేవాసమాజ్ 9618933189.

8/9, కావేరినది పుష్కరాలు, గోకర్ణం, శృంగేరి, ఉడిపి, వోర్నాడు, మైసూర్, బెంగ్లూర్, అలిబేడు, ఏలూరు, కుక్కి, 15 యా॥10రో॥ 10,800/- 21/10 వైష్ణవిదేవియాత్ర 12800/- రై॥బ॥వ॥భో॥ ✆ 9849274315.

సాయిటూర్స్: మహారాష్ట్ర 5 జ్యోతిర్లింగాలు, అష్టగణపతులు, షిరిడి Oct 5, రూ॥ 9000/- ★ కేరళ: గురువాయర్, కొచ్చిన్, త్రివేంద్రం, మునార్ రూ॥ 8500/-, Oct-13. భో+వ ✆ 9848664831

శ్రీ మానస ట్రావెల్స్ కావేరి నది పుష్కర యాత్ర 3/9 శ్రీరంగం, రామేశ్వరం, పళని 12 రో. 38 క్షే॥ రూ. 8000. 15/9 తలకావేరి, గోకర్ణం, మైసూరు 10 రో. 22 క్షే॥లు. బ+టీ+బో 9000/- సం: 9493609403

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తెరపై సేవల సమాచారం!

- ఓపీ నుంచి పరీక్షల నివేదికల వరకు
- 'గాంధీ'లో అందుబాటులోకి యంత్రాలు



అందించనున్న సేవల సమాచారం

ఈనాడు, హైదరాబాద్ - న్యూస్‌టుడే, గాంధీ ఆసుపత్రి

గాంధీ ఆసుపత్రికి వచ్చే రోగులకు వివిధ సేవలు అందించేందుకు కియోస్క్‌లు అందుబాటులోకి వచ్చాయి. జాతీయ ఆరోగ్య మిషన్‌లో భాగంగా ఈ యంత్రాలను ఏర్పాటు చేశారు. గురువారం వీటిని గవర్నర్ ప్రారంభించారు. ఒక్క టచ్‌తో ఆసుపత్రికి సంబంధించి మొత్తం సమాచారం క్షణాల్లో రోగుల ముందు ప్రత్యక్షం కావడం వీటి ప్రత్యేకత. ఆన్‌లైన్‌లో ఓపీ సేవల నుంచి ఏ రోజు ఏ వైద్యుడు అందుబాటులో ఉంటారు... వారు ఉండే గది నంబరు...ఇలా సమాచారం మొత్తం తెలుస్తుంది. తొలిసారి గాంధీలో వీటిని ప్రవేశపెట్టడం వల్ల రోగులకు ఎంతో సౌలభ్యకరమని వైద్యులు చెబుతున్నారు.

ఆన్‌లైన్‌లోనే ఓపీ సేవలు..

గాంధీలో రోజూ ఉదయం 8 గంటలకే ఓపీ సేవలు ప్రారంభమవుతాయి. దూరాభారం నుంచి వచ్చేవారైతే ముందురోజు రాత్రే ఆసుపత్రి వద్దకు చేరుకుంటుంటారు. మరుసటిరోజు క్యూ కడతారు. సోమ, మంగళ, బుధవారాల్లో ఎక్కువ రద్దీ ఉంటుంది. ఓపీ కార్డు తీసుకొని వైద్యులకు చూపించి బయటకు వెళ్లే సరికి మధ్యాహ్నం దాటుతుంది. కొంచెం ఆలస్యమైనా మళ్లీ రెండో రోజు ఓపీ సేవల వరకు నిరీక్షించాల్సిందే. ఇలాంటి వారికి ఇబ్బంది లేకుండా ఆన్‌లైన్‌లోనే ఓపీని పొందే వెసులుబాటు ఈ కియోస్క్‌ల ద్వారా సాధ్యమవుతుందని వైద్యులు తెలిపారు. ఆసుపత్రిలో ఏ అంతస్తులో ఏ విభాగం ఉందో ఈ యంత్రాల వల్ల ఒక్క టచ్‌తో తెలుసుకోవచ్చు. ఇక గ్యాస్ట్రోఎంటరాలజీ, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, న్యూరాలజీ, కార్డియాలజీ ఇలా కొన్ని కీలక ఓపీ సేవలు వారానికి రెండు, మూడు రోజులు మాత్రమే ఉంటాయి. ఆయా రోజుల్లో ఓపీ లభించకపోతే అంతేసంగతి. ఈ నేపథ్యంలో ఏయే తేదీల్లో ఏ వైద్యులు ఉంటారు...ఎన్ని గంటల వరకు ఉంటారు...తదితర సమాచారం తెలుసుకోవచ్చు.

నిరీక్షణ లేకుండా

ప్రస్తుతం గాంధీ ఆసుపత్రిలో దాదాపు 30 వరకు సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉన్నాయి. సరాసరి 1200-1500 మంది వరకు రోగులు వస్తున్నారు. 200 మంది ఇన్‌పేషెంట్లుగా చేరుతున్నారు. చిన్నా పెద్ద కలిపి దాదాపు 100 వరకు శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వందల సంఖ్యలో నిత్యం పరీక్షలు చేస్తుంటారు. ఈ నివేదికల కోసం గంటల తరబడి నిరీక్షణ ఉంటోంది. అసలు నివేదిక సిద్ధమైందో... లేదో తెలియదు. ఈ కియోస్క్ వద్దకు వెళ్లి కంప్యూటర్ తెరపై పరీక్షల రిపోర్టుల వద్ద క్లిక్ చేసి రోగి ఐపీ నంబరును నమోదు చేస్తే నివేదిక వచ్చిందో లేదో తెలుస్తుంది. తక్షణం ఆయా కౌంటర్ల వద్దకు వెళ్లి తీసుకోవచ్చు.

లోపాలపై ఫిర్యాదులు

ఆసుపత్రిలో సేవల లోపాలు... వైద్యులు, సిబ్బంది నుంచి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఇప్పటివరకు ఎవరికి ఫిర్యాదు చేయాలో చాలామందికి తెలియదు. ప్రస్తుతం ఇదే యంత్రంలో ఫీడ్‌బ్యాక్ విధానం ఉంది. సేవలు నచ్చకపోయినా, ఎలాంటి సమస్య తలెత్తినా తమ అభిప్రాయాలను ఇందులో నమోదు చేయొచ్చు. ఇవేకాక జాతీయ ఆరోగ్య కాలమానిని, వ్యాధులు, పరిస్థితులు ఇతర సమాచారం తెలుసుకునే వీలు కల్పించారు.





స్వేచ్ఛగా వెళ్లే అవకాశం ఉంటే..

నవ్య ఆలోచన.. భద్రతకు ఆలంబన

- నగర వీధులు 'స్మార్ట్' చేద్దాం
- రహదారులను ప్రమాద రహితంగా మార్చే లక్ష్యం

ఈనాడు, హైదరాబాద్, మాదాపూర్, న్యూస్‌టుడే

మహా నగరంలో రోడ్డు దాటాలంటే పెద్ద కష్టమే. పాదచారులు నడవడానికి చోటుండదు..బొయ్‌బొయ్ మంటూ ఊపిరిసలపని రీతిలో వాహనాలు దూసుకుపోతుంటాయి. పిల్లలు, మహిళలు, వృద్ధుల భద్రత ప్రశ్నార్థకమే.. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రయాణికుల సమస్యలు ఎన్నో. వీటికి పరిష్కారాలు చూపిస్తున్నా పూర్తి స్థాయిలో ఆచరణలోకి రావడం లేదు. ఇలాంటి పౌర సమస్యలకు సాంకేతికత పరిజ్ఞానం(ఐటీ) శాశ్వత పరిష్కారాన్ని చూపగలదా? ఇదే అన్వేషణలో పోలీసులు, పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థల తోడ్పాటు తీసుకుని 'స్మార్ట్ స్ట్రీట్ ల్యాబ్' పనిచేయబోతుంది.

ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో ఐటీ అందించిన ఫలాలెన్నో. సాంకేతిక పరిజ్ఞానం చేరువై కష్టతరమైన పనులు సైతం సులభమయ్యేలా చేసింది. వేర్వేరు రంగాల్లో ఆయా ప్రయోజనాలు ఇప్పటికే మనం చూస్తున్నాం. రోడ్డు భద్రత, మహిళల భద్రతకు సంబంధించిన ఇబ్బందుల పరిష్కారాల కోసం కూడా ఐటీని వినియోగించే దిశగా వరల్డ్ రిసోర్సెస్ ఇనిస్టిట్యూట్(డబ్ల్యుఆర్ఐ) ఇండియా రోస్ సెంటర్‌తో కలిసి తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నం మొదలు పెట్టింది. ప్రయోగాత్మకంగా ప్రాజెక్ట్‌ను గురువారమే ప్రారంభించారు. ఐటీకారిడార్ ప్రాంతాన్ని ఇందుకు ఎంపిక చేయడం గమనార్హం.

ఇలా ఉంటే

సైకిల్ తొక్కడానికి అనువుగా ఒకప్పుడు నగరం ఉండేది. తక్కువ దూరాలకు రహదారిపై సురక్షితంగా నడిచి వెళ్లిపోయేవారు. ఇక వాహనాలు సైతం పరిమితంగా ఉండేవి. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. నిజానికి అప్పటిలా ఉంటేనే భద్రమైన నగరమని డబ్ల్యుఆర్ఐ పరిశోధన తెలియజేస్తోంది. నగరంలో పూర్వ సురక్షిత పరిస్థితులను నెలకొల్పడానికి స్మార్ట్ వీధులుగా మార్చాల్సిన అవసరాన్ని వెల్లడిస్తోంది.

ప్రమాదాలకు చెక్ పెట్టేలా..

భారత్‌లో మోటారు వాహనాల వినియోగం బాగా పెరిగింది. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ నివేదిక ప్రకారం 2014-15లో దేశంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య 2.5 శాతం (4,89,400 నుంచి 5,01,423) పెరిగింది. ఈ ప్రమాదాల కారణంగా మరణాలు కూడా 4.6శాతం(1,39,671 నుంచి 1,46,133) అధికమయ్యాయి. ఇక ప్రమాదాల వల్ల గాయాలైన వారి సంఖ్య 1.4 శాతం పెరిగింది. భారత్‌లో అతిపెద్ద రోడ్డు వ్యవస్థ ఉంది. 2030 నాటికి మొత్తం వాహనాల సంఖ్య 500-600 మిలియన్లకు చేరుకుంటుందని అంచనా. ఈ నేపథ్యంలో రోడ్లపై ప్రమాదాల సంఖ్య తగ్గించాలనే ఉద్దేశంతో డబ్ల్యుఆర్ఐ ఇండియా రోస్ సెంటర్ సంకల్పించింది. పాదచారులు సురక్షితంగా నడిచేందుకు అనువైన పరిస్థితుల కల్పన, సైకిల్ తొక్కేందుకు చక్కటి మార్గాలు కల్పించేందుకు స్మార్ట్ ఆలోచనల దిశగా ఈ ల్యాబ్ రూపకల్పన తెచ్చింది. సమాచార సాంకేతిక పరిజ్ఞానంలో ముందువరసలో ఉన్న భాగ్యనగరంలో అదే రీతిలో ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరిగిపోవడంతో ఇక్కడి ప్రభుత్వంతో కలిసి సమస్యల పరిష్కారానికి ఈ ప్రాజెక్టు దోహదపడనుంది.


పాదచారి వెళ్లేదెలా..

పరిష్కారాలను సూచించవచ్చు

నగర రోడ్లపై ఉన్న సమస్యలకు సివిల్ ఇంజినీరింగ్ పరిష్కారాలు కాకుండా స్మార్ట్ టెక్నాలజీతో పరిష్కారాలకు సంబంధించి సరికొత్త ఆలోచనలు ఉన్న అంకుర సంస్థలు, విద్యార్థులు, సాంకేతిక నిపుణుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ప్రాథమిక సదుపాయాలను ఎవరిపై ఆధార పడకుండా సొంతంగా నెరవేర్చగలిగే, ప్రస్తుత వ్యవస్థలో ఇమిడిపోగలిగిన, విధానాల అమలులో సాయపడేలా, పర్యావరణ అనుకూలంగా ఉండే సూచనలు చేయొచ్చు. సెప్టెంబరు 1 వరకు www.wricitieshub. org/smartstreetslab లో ఆలోచనలు పంచుకోవచ్చు. ఎంపికైన 10 బృందాలకు గచ్చిబౌలిలోని ఇండియన్ బిజినెస్ స్కూల్‌లో శిక్షణ ఇస్తారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసిన ఐటీ కారిడార్ రోడ్లలో నెలకొన్న సమస్యలను వారికి తెలియజేస్తారు. అంతేకాదు వారి చేత స్వయంగా అధ్యయనం చేయిస్తారు. నాలుగైదు నెలల పాటు పనిచేసి ఇంటర్ కనెక్టడ్, ఇంటర్ నెట్‌వర్కింగ్ ఉపకరణాలు, స్మార్ట్ ప్రొటోటైప్‌లను రూపొందిస్తారు. అనంతరం రహదారులపై ఆయా పద్ధతులను పరీక్షించి మంచి ఫలితం ఇస్తే అమలు చేసేందుకు ప్రభుత్వపరంగా నిర్ణయం తీసుకుంటారు. స్మార్ట్ స్ట్రీట్ ల్యాబ్ ఒక కార్యశాల వంటిదన్నది డబ్ల్యుఆర్ఐ డైరెక్టర్ జ్యోత్‌ఛదా మాట. రహదారిని ఉపయోగించే వారికి సమస్యల పరిష్కారానికి ఒక వేదికను చూపిస్తోందన్నారు. విద్యార్థులు, అంకురసంస్థలు, కార్పొరేట్‌లను ఒక తాటిపైకి తెచ్చే ప్రాజెక్ట్ ఇదన్నారు.

మారుదాం రయ్.. రయ్ గాలిలో సై సై

- హడలెత్తిస్తున్న కుర్రకారు ప్రయాణం



న్యూస్‌టుడే, సికింద్రాబాద్

వేగంగా వెళ్లే బస్సును ఫుట్‌బోర్డుపై కాలు పెట్టి ఎక్కడం... ఊచలు పట్టుకుని వేలాడుతూ ప్రయాణించడం యువత సరదాగా భావిస్తుంటారు... కానీ ఆ తరహా ప్రయాణం వల్ల ఎన్ని ఇబ్బందులో గుర్తించడంలేదు. నగరంలో ఏ కూడలిలో చూసినా ఇటువంటి దృశ్యాలు సాధారణమవుతున్నాయి. కుర్రకారు చేసే ఈ తరహా సాహసాలు ఒక్కోసారి వారికే కాదు ఎదుటివారి ప్రాణాలకూ చిక్కులు తెస్తున్నాయి.

ఆర్టీసీ బస్సు లోపల సీట్లు ఉన్నా, నిల్చొనేందుకు స్థలం ఉన్నా కూడా అనేకమంది విద్యార్థులు, కుర్రకారు మాత్రం ఫుట్‌బోర్డు దాటి లోపలికి వెళ్లరు. ఇలాంటి సాహస ప్రయాణమే తమకెంతో ఇష్టమన్నట్లుగా వారి ధోరణి ఉంటోంది. సికింద్రాబాద్ రేతిఫైల్, ఉప్పల్ బస్టాప్, రైల్వేస్టేషన్, 31బస్టాప్, కోఠి తదితర చోట్ల ఎక్కడ చూసినా వేలాడుతున్న విద్యార్థులే. కండక్టర్ లోపలికి రమ్మని పిలిచినా, ఎక్కేచోట ఉండవద్దని చెప్పినా చెవికెక్కించుకోవడం లేదు. భుజాన పదేసి కిలోల బరువున్న బ్యాగులతో వేలాడుతూ వెళ్లడం గమనార్హం. ఒక్కోసారి చరవాణి చూస్తూ, పాటలు వింటూ ఇలానే సాగిపోతుంటారు. వీరంతా ఏదో రెండు మూడు కిలోమీటర్ల దూరంలో దిగిపోతారని అనుకోవడం కద్దు. కానీ సుదూర ప్రాంతమైనా ఇదే పరిస్థితి. ఉదయం, సాయంత్రం వేళల్లో సికింద్రాబాద్ నుంచి తార్నాక, బోయిన్‌పల్లి, బొల్లారం, అమీర్‌పేట, ట్యాంక్‌బాండ్, దిల్‌సుఖ్‌నగర్ తదితర ప్రాంతాలకు వెళ్లే బస్సులన్నీ ఇలాగే ఉంటున్నాయి. దీని వల్ల ఎదురయ్యే ప్రమాదాలపై వారికి అవగాహన లేకపోవడం, ఎంతటి నష్టాన్ని కలిగిస్తాయో సంబంధిత అధికారులూ పర్యవేక్షించి చెప్పకపోవడం వల్ల తరచూ ఘటనలు జరుగుతున్నాయి. సికింద్రాబాద్, చిలకలగూడ ప్రాంతాల్లో కిందపడి గాయాలబారిన పడ్డ సంఘటనలు ఉన్నాయి. ఇటువంటివి తలెత్తకుండా ఉండాలంటే బస్‌పాసులు తీసుకునే సందర్భంలో చైతన్యం కల్పించడం, అలాంటి ప్రమాదకర ప్రయాణాలు చేస్తే పాసులను పునరుద్ధరించమనే హెచ్చరికలు వంటివి పెడితే కొంతలో కొంతైనా మార్పు వస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇక రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు తగినన్ని బస్సుల సంఖ్యను పెంచినా కొంతమేరకు ఇలాంటివి అరికట్టొచ్చు.

వెన్నెముక కుంచించుకుపోయే ప్రమాదం

-వాలియా, ఆర్థోపెడిక్ విభాగాధిపతి, గాంధీఆసుపత్రి



ఫుట్‌బోర్డు ప్రయాణం ఎప్పుడైనా ప్రమాదమే. పట్టుతప్పినా, బస్సు హఠాత్తుగా ఆగిపోయినా, పెద్దగుంతలో పడిన సందర్భాల్లో ఎంత గట్టిగా పట్టుకున్నా కుదింపునకు గురవడం జరుగుతుంది. ఊచలను పట్టుకుని వేలాడుతున్నప్పుడు శరీర బరువునంతా మోసేది కుడిచేయే. బస్సు కుదుపులకు గురైన సందర్భంలో అప్రమత్తంగా లేకుంటే భుజం కీలు కదిలిపోయే(డిస్‌లొకేట్) ప్రమాదం ఉంది. ఒక్కోసారి వెన్నెముక కుంచించుకుపోవడం, ఫ్రాక్చర్‌కు అవకాశముంది.

చైతన్య యాత్ర


4న యాత్రకు శ్రీకారమిలా..

సమాజంలోని పలు రుగ్మతలపై తనవంతుగా జాగృతం చేయాలని ఆయన లక్ష్యం పెట్టుకున్నారు. ఒక్కోసారి ఒక్కో అంశంపై చైతన్యం ప్రోది చేస్తూ దేశవ్యాప్తంగా పర్యటిస్తుంటాడు. ప్రస్తుతం డ్రగ్స్ మహమ్మారిపై అవగాహన కల్పిస్తు ద్విచక్రవాహనంపై ఈనెల 4న యాత్రకు శ్రీకారం చుట్టాడు. ఆయనే పంద్రవాడ చంద్రశేఖర్(56). . తూర్పుగోదావరి జిల్లా ముక్కొల్లు స్వస్థలం. మూడు దశాబ్దాల క్రితమే కుత్బుల్లాపూర్ వచ్చి స్థిరపడ్డారు. లేజర్ బ్లేడు పరిశ్రమలో కార్మికుడిగా పనిచేసే ఆయన ప్రతినెల వచ్చే వేతనంలోంచి కొంత పోగుచేసి సామాజిక చైతన్యానికి వినియోగిస్తుంటాడు. 1991లో పొగాకు నిషేధం, 1995లో ప్రపంచశాంతి కోరుతూ దేశవ్యాప్తంగా సైకిల్ యాత్ర చేపట్టాడు. ప్రభుత్వ, ప్రైయివేటు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి విద్యార్థులకు అవగాహన కల్పిస్తుంటాడు. ప్రస్తుతం పలువురు విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు అలవాటుపడడం ఆయనను కలచివేసింది. మత్తుపదార్థాలను నిషేధించాలని కోరుతూ ద్విచక్రవాహన యాత్రను ఆరంభించాడు. సోలాపూర్, పుణె, ముంబయి, సూరత్ మీదుగా ప్రస్తుతం గుజరాత్ చేరుకున్నాడు. రోజూ 150-200 కి.మీ. ప్రయాణం కొనసాగిస్తున్నాడు. వెళ్లే మార్గంలో విద్యాలయాల వద్దకు వెళ్లి సమావేశమవుతున్నాడు. మత్తుపదార్థాల జోలికి వెళ్లవద్దని, ఆ ఊబిలో కూరుకుంటే విలువైన భవిత నాశనమవుతుందని హితబోధ చేస్తున్నాడు. తన యాత్ర కొందరినైనా ఆలోచింపజేసి మార్పు తీసుకురావాలని అభిలషిస్తున్నాడు. -న్యూస్‌టుడే, పేట్‌బషీరాబాద్


చంద్రశేఖర్


గతంలో సైకిల్ యాత్ర

విష వల.. లేత మనసు విలవిల!




- ఫేస్‌బుక్ పరిచయాలు.. హద్దు మీరే చేష్టలు
- కళాశాలలకూ డుమ్మా కొడుతున్న విద్యార్థులు
- పర్యవేక్షణ కీలకమంటున్న నిపుణులు

ఈనాడు, హైదరాబాద్

"సర్.. మా అమ్మాయి వైఖరి కొద్దిరోజులుగా మారింది... ఒకరోజు స్నేహితురాలి పుట్టినరోజంటూ రాత్రి వెళ్లి తెల్లవారుజామున ఇంటికి వచ్చింది. ఎందుకు ఆలస్యమైందని ప్రశ్నిస్తే అక్కడే నిద్రించానని చెప్పింది. తర్వాత కూడా కళాశాలలోనే ఎక్కువసేపు ఉంటోంది. వెళ్లి విచారిస్తే ఒక అబ్బాయితో చనువుగా ఉంటున్నట్లు తేలింది. ఇంటికి వచ్చాక నిలదీస్తే తామిద్దరం ప్రేమించుకున్నామని చెబుతోంది. పదో తరగతి వరకు బాగానే చదివిన అమ్మాయి ఇంటర్‌లో చేరిన తర్వాతే ప్రవర్తన మారింది. ఖరీదైన చరవాణిని స్నేహితులు ఇచ్చారంటూ చెప్పి దాంతోనే ఎక్కువ సేపు గడుపుతోంది. ఇది కూడా ఆ అబ్బాయి ఇచ్చాడని తర్వాత చెప్పింది. అబ్బాయిపై కేసు పెట్టడం, ఠాణాలకు వెళ్లడం మాకు ఇష్టం లేదు.. మా అమ్మాయికి కౌన్సెలింగ్ ఇవ్వండి.. ఇప్పటినుంచి సక్రమంగా చూసుకుంటాం."

-అంబర్‌పేటలో నివాసముంటున్న ఓ ప్రైవేటు ఉద్యోగి 'భరోసా' కేంద్రంలో పోలీస్ అధికారులతో కొద్దిరోజుల క్రితం అన్న మాటలివి. ఫేస్‌బుక్‌లో పరిచయాలే తమ కుమార్తెను మార్చేశాయని తెలిపారు. వెంటనే స్పందించిన పోలీస్ అధికారి సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే కొన్ని ఇబ్బందులను విద్యార్థినికి వివరించారు. మానసిక నిపుణులతో కౌన్సెలింగ్ ఇప్పించారు. కౌమార దశలో ఉన్న ఆ అమ్మాయి ఒక్కరే కాదు.. నగరంలోని పలు విద్యాసంస్థలు, కళాశాలల్లో చదువుకుంటున్న పదోతరగతి, ఇంటర్మీడియేట్ విద్యార్థుల్లో కొందరు ఫేస్‌బుక్, వాట్సాప్ పరిచయాల ద్వారా హద్దులు మీరుతున్నారంటూ అధికారులు చెబుతున్నారు. వీరికి కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అవసరమైనప్పుడు కేసులు కూడా నమోదు చేస్తున్నామని తెలిపారు.



కౌమారదశలో ఉన్న విద్యార్థుల్లో 90శాతం మంది కొత్త స్నేహితులను ఫేస్‌బుక్ ద్వారా పరిచయం చేసుకుంటున్నారు. ఆకర్షణ.. క్రమేణా ప్రేమ వలయంలోకి దిగుతున్నారు. ఫేస్‌బుక్‌లో స్నేహితులు ఎంత ఎక్కువగా ఉంటే అంత క్రేజ్ అన్న భావన వారిలో నెలకొంటోంది. సంభాషణలు, ఫోటోలు, చిన్ననాటి విషయాలను పరస్పరం పంచుకున్న అనంతరం ఫోన్ నంబర్లను తీసుకుంటున్నారు. ఆ తర్వాత తరచూ మాట్లాడుకుంటున్నారు. అబ్బాయిలైతే కథానాయికల ఫోటోలు పోస్ట్ చేసి ఇంతకన్నా బావున్నావ్... అంటూ వ్యాఖ్యలు చేస్తున్నారు. దీంతోపాటు సిక్స్‌ప్యాక్‌కు ప్రయత్నించాం.. అంటూ శరీరంపై అరకొర దుస్తులున్న చిత్రాలు పంపుతున్నారు. వీటికి అదనంగా ప్రసార మాధ్యమాలు, యూట్యూబ్‌లో అశ్లీల దృశ్యాలను ఒకటి, రెండు నిమిషాల వీడియోల మాదిరి రూపొందించి పంపుతున్నారు. గట్టిగా వ్యతిరేకిస్తే సారీ అంటూ క్షమాపణ చెబుతున్నారు. కొందరు విద్యార్థినులు తమ స్నేహితులైన అబ్బాయిలకు పూలు, పండ్లు, కొన్ని చిత్రాలు పోస్ట్‌చేస్తున్నారు. ఫోన్‌నంబర్లను వాట్సాప్ బృందాలుగా మార్చుకుని వాటి ద్వారా పరస్పరం చాటింగ్‌లో ఉంటున్నారు.

గైర్హాజరవుతూ..



ఫేస్‌బుక్‌లో పరిచయం, ఫోన్‌నంబర్ల వరకూ వచ్చాక కొందరు విద్యార్థినీ, విద్యార్థులు చెట్టాపట్టాలేసుకుని బయటకు వెళ్తున్నారు. కళాశాలల్లో తరగతులున్నా గైర్హాజరవుతున్నారు. సికింద్రాబాద్, బేగంపేట, పంజాగుట్ట, సోమాజిగూడ, అమీర్‌పేట, ఎస్సార్‌నగర్, కోఠి, నారాయణగూడ, హిమాయత్‌నగర్, అంబర్‌పేట ప్రాంతాలలో తమ దృష్టికి వచ్చిన కొందరు విద్యార్థుల వ్యవహారాన్ని ఈ సందర్భంగా పోలీసులు ప్రస్తావిస్తున్నారు. బృందాలుగా మల్టీప్లెక్స్‌లు, రెస్టారెంట్‌లకు కొందరు వెళ్తుండగా... ఇంకొందరు హుక్కా కేంద్రాలకు వెళ్తున్నారని వివరించారు. హుక్కా మత్తులో తనతోపాటు వచ్చినవారు ఏంచేస్తున్నారో తెలియని పరిస్థితిలో విద్యార్థినులుంటున్నారని పోలీస్ అధికారులు తెలిపారు. గండిపేట, నెక్లెస్‌రోడ్, సికింద్రాబాద్, బంజారాహిల్స్ తదితర ప్రాంతాలలోని నిర్మానుష్య ప్రదేశాలలో కళాశాలల సమయంలో కూడా డుమ్మా కొట్టి విద్యార్థులు కనిపిస్తున్నారు. తల్లిదండ్రులు కౌన్సెలింగ్ కోసం వీరిని తమ వద్దకు తీసుకువచ్చినప్పుడే ఇలాంటివి తెలుస్తున్నాయని 'భరోసా 'కేంద్రం బాధ్యురాలు, ఏసీపీ డి.కవిత తెలిపారు. సామాజిక మాధ్యమాల ప్రభావం వల్ల పిల్లలు ఇలా మారిపోతున్నారని.. పీకల్లోతు ఆకర్షణలో మునిగిపోయిన వీరికి సున్నితంగా, సరళంగా కౌన్సెలింగ్ ఇచ్చి మారుస్తున్నామని వివరించారు. కౌమారదశలో ఉన్న పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉంటే అవాంఛనీయ ఘటనలు తగ్గే అవకాశాలున్నాయని పేర్కొన్నారు.

కట్టు తప్పుతుంటే కాపాడుకున్నారు



సికింద్రాబాద్‌లో నివాసముంటున్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు ఇంటర్ చదువుతున్న కుమార్తె ఉంది. స్థానికంగా ప్రముఖ విద్యాసంస్థలో ఆమెను చేర్పించాడు. వృత్తిరీత్యా ఆయన బెంగళూరులో ఉంటూ వారాంతాల్లో వస్తున్నారు. మూడునెలల నుంచి విద్యార్థిని ప్రవర్తన పూర్తిగా మారింది. తల్లి చరవాణి తీసుకుని స్నేహితులతో మాట్లాడుతుండేది. ఫోన్‌లో నగదు నిల్వలను రీ-ఛార్జ్ చేయించుకుని వస్తానంటూ సాయంత్రం వెళ్లి రాత్రి వచ్చేది. ఎందుకింత ఆలస్యమైందని తల్లి ప్రశ్నిస్తే నన్ను అనుమానిస్తున్నావా? అని ఎదురు ప్రశ్నలు వేసేది. ఒకరోజు తల్లికి అనుమానం వచ్చి చరవాణి చూడగా... అదే కళాశాలలో చదువుకుంటున్న ఇద్దరు అబ్బాయిలతో తరచూ మాట్లాడుతుండడమే కాకుండా వారితో కలిసి సినిమాలకు, రిసార్ట్‌కు వెళ్లిన ఫోటోలు కనిపించాయి. భర్త దృష్టికి ఆమె విషయం తీసుకెళ్లడంతో ఆయన వచ్చి కళాశాల యాజమాన్యంతో మాట్లాడారు. ముగ్గురు విద్యార్థులకూ వారు బుద్ధి చెప్పారు. కొద్దిరోజుల అనంతరం విద్యార్థిని మరో యువకుడితో డేటింగ్‌కు వెళ్లడంతో గమనించి తల్లిదండ్రులిద్దరూ 'భరోసా' కేంద్రానికి తీసుకువచ్చారు. మూడురోజుల పాటు కౌన్సెలింగ్ ఇచ్చిన అనంతరం తాను ప్రవర్తన మార్చుకుంటానని విద్యార్థిని తెలిపింది. నెలరోజుల పాటు బెంగళూరుకు తీసుకెళ్లాలని అధికారులు సూచించడంతో తల్లిదండ్రులు అలానే చేశారు. ఆ తర్వాత తిరిగి కళాశాలలో చేర్పించారు. ప్రస్తుతం విద్యార్థిని చక్కగా చదువుకుంటున్నట్లు తల్లిదండ్రులు పోలీసులకు తెలిపారు.

గత ఏడు నెలల్లో ఇలా...

నెల	జనవరి	ఫిబ్రవరి	మార్చి	ఏప్రిల్	మే	జూన్	జులై
ఫిర్యాదులతో కౌన్సెలింగ్	38	32	47	39	29	41	44

రూ.500 ఇస్తేనే బిల్లులు

మరుగుదొడ్ల నిర్మాణంలోనూ లంచావతారులు



ఈనాడు, హైదరాబాద్

అంతా కలిపితే రూ.12 వేలు... పేదలు ఆత్మగౌరవం కోసం కట్టుకునే మరుగుదొడ్డి (పాయిఖానా)కి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లిస్తున్న వ్యయం. జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగంలోని కొందరు అధికారులు ఈ వ్యవహారం లోనూ లంచాలు దండుకోవడంపై లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిల్లు మంజూరు చేయాలంటే ఒక్కో నిర్మాణానికి రూ.500 ఇవ్వాల్సిందేనని ఒత్తిడి చేస్తున్నారని వాపోతున్నారు.

హైదరాబాద్ మహానగరపాలక సంస్థ (జీహెచ్ఎంసీ) ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అనేక ప్రయత్నాలు చేస్తోంది. రహదారుల అభివృద్ధి నుంచి వ్యక్తిగత శుభ్రత వరకు స్వచ్ఛ స్ఫూర్తి కనిపించాలని కమిషనర్ బి.జనార్దన్‌రెడ్డి వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా వ్యక్తిగత, సామాజిక మరుగుదొడ్ల నిర్మాణానికి పెద్దపీట వేశారు. బస్తీలు, కాలనీలు పరిశుభ్రంగా ఉంటేనే నగరం ఆరోగ్యంగా ఉంటుందనే లక్ష్యంతో పేదలకు వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేశారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులతో జీహెచ్ఎంసీ లక్ష్యం నెరవేరడం లేదు. అవకాశమున్న ప్రతిచోటా మామూళ్లు దండుకొనేందుకు అలవాటుపడిన కొందరు అధికారులు.. వారి పరిధిలోని ప్రాంతాల్లో ఎన్ని మరుగుదొడ్లు మంజూరయ్యాయి? రూ.500 చొప్పున తీసుకొంటే ఎంత వసూలవుతుంది? అని లెక్కలేసుకొంటున్నారు. నిర్మించుకొంటే డబ్బులిస్తామని చెప్పిన అధికారులు... నిర్మాణం పూర్తయ్యాక ముఖం చాటేస్తున్నారని బస్తీల వాసులు చెబుతున్నారు. మెహిదీపట్నం, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, యూసఫ్‌గూడ, ఉత్తర మండలంలోని పలు సర్కిళ్లలో ఈ తరహా ఫిర్యాదులు ఎక్కువ వస్తున్నాయి. మామూళ్ల వసూలుపై జనం నుంచి ఫిర్యాదులొస్తున్నాయంటూ.. ఉన్నతాధికారులు ఇంజినీరింగ్ విభాగం వారిని హెచ్చరించినట్లు సమాచారం. ఇప్పటికి 1698 నిర్మాణాలు పూర్తయినట్లు అధికారులు చెబుతున్నా.. వీరిలో ఎందరికి రూ.12 వేలు చెల్లించారంటే మాత్రం ఆ వివరాలు లేవంటూ దాటవేయడం గమనార్హం.

భోజగుట్టే ఉదాహరణ..

నగరంలోని పెద్ద మురికివాడల్లో మెహిదీపట్నంలోని భోజగుట్ట ఒకటి. ఇక్కడ మూడు మురికివాడలుంటాయి. 1800 ఇళ్లు, 15 వేల మంది జనాభా ఉంటారు. చాలా ఇళ్లకు వ్యక్తిగత మరుగుదొడ్లు లేవు. ఇటీవల సంబంధిత అధికారులు స్థానికులతో మాట్లాడి నిర్మాణానికి ముందుకు వస్తే రూ.12వేల ఆర్థిక సహాయం ఇస్తామని వివరించారు. సానుకూలంగా స్పందించిన సుమారు 349 మందికి మరుగుదొడ్లు మంజూరయ్యాయి. వాటిలో 110 నిర్మాణాలు మొదలవగా కేవలం 60 మందికి మాత్రమే ఆర్థిక సహాయం అందింది. మిగిలిన వాళ్లు గోడల వరకు పనులు పూర్తి చేసి.. అధికారులు డబ్బులిస్తే రేకులు వేసుకుంటామని చెబుతున్నారు. అప్పు తీసుకొచ్చిన డబ్బుతో నిర్మించుకొన్నామని... ఇంత వరకు రూపాయి కూడా అధికారులు ఇవ్వలేదని స్థానిక మహిళ లక్ష్మమ్మ తెలిపారు.

మంజూరైనవి:	2,001
నిర్మాణం మొదలైంది:	1,985
మొదటి దశలో ఉన్నవి:	222
నిర్మాణం పూర్తయినవి:	1,698
పూర్తి కావాల్సినవి:	303

ఇలా చేయాలి..

ఈ ప్రక్రియలో అవకతవకలకు తావులేకుండా జీహెచ్ఎంసీ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. నిబంధనల ప్రకారం పునాది దశ పూర్తవగానే మొదటి విడతగా రూ.6 వేలు లబ్ధిదారుకు చెల్లించాలి. దాంతోపాటు ఆ నిర్మాణానికి సంబంధించిన ఫొటోలు తీసి ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో రెండుసార్లు జియో ట్యాగింగ్ చేయాలి. మరుగుదొడ్డి పూర్తయ్యాక మూడోసారి ఫొటో అప్‌లోడ్ చేసి మళ్లీ జియోట్యాగింగ్ చేయాలి. అనంతరం మిగిలిన రూ.6 వేలు చెల్లించాలి. ఈ ప్రక్రియ ద్వారా అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా లబ్ధిదారు వివరాలు, నిర్మాణ స్థితిగతులు సాఫ్ట్‌వేర్‌లో నమోదవుతాయి. క్షేత్రస్థాయిలో మాత్రం ఇవేవీ అమలవట్లేదు. ఫొటోలు తీసుకొంటున్నారుగానీ.. జియోట్యాగింగ్ అంశాన్ని పట్టించుకోవట్లేదు. రేకుల వరకు నిర్మాణాలు పూర్తయినా.. ఒక్క రూపాయి లబ్ధిదారులకు చేరట్లేదు.

యువ వైద్యులు పరిశోధనలపై దృష్టి సారించాలి

'పబ్లిక్‌హెల్త్ ఫౌండేషన్' అధ్యక్షుడు డా.శ్రీనాథ్‌రెడ్డి ● ఉస్మానియా వైద్యకళాశాలలో ప్రారంభమైన 'ఓస్మోకాన్-2017'



సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న శ్రీనాథ్‌రెడ్డి తదితరులు

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే: ప్రస్తుత పరిస్థితులు, అవసరాలు, వైద్యరంగంలో వస్తున్న మార్పులకనుగుణంగా యువ వైద్యులు పరిశోధనలపై ప్రత్యేక దృష్టి సారించాలని పబ్లిక్‌హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డా. కె. శ్రీనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. పరిశోధనల పట్ల యువ వైద్యుల్లో ఆసక్తిని పెంచడంతో పాటు వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా కోఠిలోని ప్రతిష్ఠాత్మక ఉస్మానియా వైద్య కళాశాల(ఓఎంసీ) ఆధ్వర్యంలో 8వ 'ఓస్మోకాన్-2017' వైద్యశాస్త్ర వైజ్ఞానిక సదస్సు, ప్రదర్శనలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఓఎంసీ ప్రిన్సిపల్ అరుణ రామయ్యప్రోత్సాహంతో 2కే13 బ్యాచ్ ఆధ్వర్యంలో కళాశాల వేదికగా మూడు రోజులు జరిగే ఈ కార్యక్రమానికి కె.శ్రీనాథ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి ప్రత్యేకంగా రూపొందించిన సావనీర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైద్యవిద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. వైద్యులు చేసిన పరిశోధనలకు సంబంధించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఉంటుందని ఓస్మోకాన్ నిర్వాహక కమిటీ ప్రతినిధి, వైద్యవిద్యార్థి డా.రాహుల్ వివరించారు. ముగింపు వేడుకలకు ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) ప్రాంతీయ సలహాదారులు డా. పతంజలి దేవ్‌నాయర్, తెలంగాణ ప్రభుత్వ వైద్యుల ఫోరం ఛైర్మన్ డా.గోపాల్‌కిషన్, ప్రముఖ హృద్రోగ వైద్యనిపుణులు డా.సోమరాజ్, ఆస్ట్రేలియాకు చెందిన డా.ఎలిజిబెత్, ఓఎంసీ అనాటమీ విభాగం పూర్వ విభాగాధిపతి డా.పరిప్లవి, ఓఎంసీ వైస్‌ప్రిన్సిపాళ్లు డా.ఎజిల్, డా.వాణి వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

ఎవరు 'నయీం భాయి'?

బెదిరింపుల కేసులో పోలీసుల ఆరా

ఈనాడు, హైదరాబాద్: నయీం పేరు చెప్పి మైలార్‌దేవ్‌పల్లికి చెందిన వీరేశ్‌ను బెదిరించిన వ్యక్తి గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు. షాద్‌నగర్ ఎన్‌కౌంటర్‌లో నయీం మరణించి సరిగ్గా ఏడాది దాటిన మరుసటి రోజే అతడి పేరుతో బెదిరింపుల ఘటన వెలుగు చూడటం కలకలం రేపింది. టీఎన్‌జీవోలకు చెందిన స్థలంలో ఓ ప్లాటును రిజిస్టర్ చేయాలంటూ గుర్తు తెలియని వ్యక్తి తనను ఫోన్‌లో బెదిరించాడంటూ వీరేశ్ పోలీసులను ఆశ్రయించారు. ఈ ఆడియో క్లిప్పింగులను పోలీసులకు అందజేశారు. ఏఈ విద్యాసాగర్‌కు స్థలం విక్రయిస్తున్నట్లు రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చి సంతకం పెట్టాలని బాధితుడిని ఆగంతుకుడు బెదిరించాడు. విద్యాసాగర్‌కు ఎమ్మెల్యే, పోలీసులతో మంచి పరిచయాలున్నాయంటూ చెప్పుకొచ్చాడు. 'విద్యాసాగర్ సంబంధించిన వ్యక్తి అశోక్.. మేడమ్‌ను తీసుకొని వస్తాడు.. రిజిస్ట్రేషన్ చేయి.. ఇదే ఆఖరుసారి నీకు చెప్పడం.. లేదంటే అంతు చూస్తాను..' అంటూ తీవ్రంగా హెచ్చరించాడు. విద్యాసాగర్, అశోక్ ఇద్దరూ గగన్‌పహాడ్‌లో విద్యుత్తు శాఖలో పనిచేస్తుండటం ప్రాధాన్యం సంతరించుకొంది. ఆగంతుకుడి ఫోన్ నంబరుపై గురువారం ఆరా తీశారు. విద్యాసాగర్, అశోక్‌నూ విచారించినట్లు తెలిసింది. ఆగంతుకుడు ఎవరనే విషయంపై ఇంకా ఆధారాలు లభించనట్లు సమాచారం. తెలిస్తే గతంలో నయీంతో సంబంధాలున్నాయా..? లేక అతడి ముఠాలో పనిచేశాడా..? అతడి పేరుతో బెదిరించాడా..? అనేది తెలియనుంది.

అవయవదానానికి ముందుకొచ్చిన యువ పారిశ్రామిక వేత్తలు


అపోలో అధ్యక్షులు హరిప్రసాద్‌కు రాఖీ కడుతున్న చిన్నారి

ఫిల్మ్‌నగర్: సీఐఐ యంగ్ ఇండియన్ ఆధ్వర్యంలో యువ పారిశ్రామిక వేత్తలు స్వచ్ఛందంగా అవయవదానానికి ముందుకొచ్చారు. జూబ్లీహిల్స్‌లోని అపోలో మెడికల్ కళాశాల ప్రాంగణంలో అపోలో ఆస్పత్రి, జీవన్‌దాన్, సీఐఐ యంగ్ ఇండియన్ సంయుక్తంగా గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యువ పారిశ్రామిక వేత్తలు అవయవదానం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అపోలో ఆస్పత్రుల అధ్యక్షుడు డా. కె. హరిప్రసాద్ మాట్లాడుతూ.. లక్ష మంది అపోలో ఉద్యోగులతోనూ ఈ నెల 13న ప్రతిజ్ఞ చేయించనున్నట్లు స్పష్టం చేశారు. దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ అవయవదానంలో ముందంజలో ఉందన్నారు. అయినా ఇంకా లక్ష మంది వరకు కాలేయ మార్పిడి కోసం ఎదురుచూస్తున్నారని గుర్తు చేశారు. జీవన్‌దాన్ సీఈఓ డా.స్వర్ణలత మాట్లాడుతూ ఎంతో మంది రోగులు అవయవాలను పొందలేక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. జీవన్‌దాన్ ప్రారంభమైన మొదటి ఏడాది 41 అవయవదానాలు చేయగా గతేడాది 106 అవయవదానాలు చేశామన్నారు. అపోలో సీనియర్ కన్సల్టెంట్ కార్డియో థొరసిక్ సర్జన్ డా.ఏజీకే గోఖలే, డా.మనీష్‌వర్మ, డా.సుబ్రహ్మణ్యం, డా.పద్మజ, అపోలో మెడికల్ డైరెక్టర్ రవీంద్రబాబు, సందీప్, జ్యోతి పాల్గొన్నారు.

యువతిని మోసం చేసిన కేసులో యువకుడు.. వైద్యుడి అరెస్టు

నాగోలు, న్యూస్‌టుడే: ఓ యువతిని ప్రేమించానని.. పెళ్లిచేసుకుంటానని నమ్మించి.. గర్భవతిని చేసిన యువకుడిని.. ఆమెకు గర్భవిచ్ఛిత్తి చేసిన వైద్యుడిని పోలీసులు రిమాండుకు తరలించారు. ఇన్‌స్పెక్టర్ కాశిరెడ్డి కథనం ప్రకారం... ఎన్టీఆర్‌నగర్‌లో నివసించే యువతి(19)ని ఎల్బీనగర్ సమీపంలోని ఎస్బీహెచ్ కాలనీలో నివసించే సుదర్శన్ మూడేళ్లుగా ప్రేమిస్తున్నానంటూ వెంటపడుతున్నాడు. పెళ్లిచేసుకుంటానంటూ మభ్యపెట్టి గర్భవతిని చేశాడు. ఈ విషయం యువకుడి ఇంట్లో తెలియడంతో ఎలాగోలా ఆమెను వదిలించుకునేందుకు తన తల్లి సారమ్మతో కలిసి పథకం వేశారు. గర్భవతిగా ఉండి వివాహం చేసుకోవడం బాగోదనీ.. గర్భవిచ్ఛిత్తి చేశాక పెళ్లి చేసుకోవచ్చని నమ్మించారు. రెండు నెలల క్రితం కూకట్‌పల్లిలో ఉండే సుధాకర్ అనే ఆర్ఎంపీ వైద్యుని వద్దకు తీసుకుని వెళ్లగా ... అతడు ఇచ్చిన మాత్రతో యువతికి గర్భస్రావం జరిగింది. తదనంతరం తల్లీకొడుకులు మాటమార్చారు. పెళ్లికి నిరాకరించారు. దీంతో తాను మోసపోయినట్లు గ్రహించిన యువతి నాలుగు రోజులక్రితం ఎల్బీనగర్ పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదుచేసిన పోలీసులు ఆర్ఎంపీ వైద్యుడు సుధాకర్‌తోపాటు సుదర్శన్‌ను గురువారం అరెస్టు చేశారు.

రియాక్టర్ పేలి కార్మికుడి దుర్మరణం

జీడిమెట్ల, న్యూస్‌టుడే: జీడిమెట్ల పారిశ్రామికవాడలోని స్మైలెక్స్ ల్యాబొరేటరీస్‌లో రియాక్టర్ పేలి గాయపడిన ఇద్దరు కార్మికుల్లో ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందాడు. బుధవారం రాత్రి 7 గంటల ప్రాంతంలో ఈ పరిశ్రమలో రియాక్టర్ పేలిన విషయం విదితమే. ఈ సంఘటనలో సూరారం కాలనీలో ఉంటూ ఇదే పరిశ్రమలో పనిచేస్తున్న విజయనగరం జిల్లా, సాలూరు మండలం, చిన బోరు బండ గ్రామానికి చెందిన అప్పలనాయుడు(45)తోపాటు, మరో కార్మికుడు జె.వి. శ్రీనివాసరావు(48)కు తీవ్రగాయాలయ్యాయి. నగరంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అప్పలనాయుడు బుధవారం రాత్రి మృతిచెందాడు. శ్రీనివాసరావు పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాద స్థలాన్ని గురువారం కర్మాగారాల తనిఖీ శాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, జీడిమెట్ల సీఐ శంకర్‌రెడ్డి సందర్శించారు. రియాక్టర్ వద్ద మిథనాల్‌తో శుభ్రం చేస్తుండగా స్టాటిక్ ఎలక్ట్రిసిటీ (స్థిరవిద్యుత్తు) ఏర్పడి ప్రమాదం జరిగిందని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పరిశ్రమ యాజమాన్యంపై కేసు నమోదు చేస్తామన్నారు. ఈమేరకు పోలీసులు సైతం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అప్పలనాయుడు కుటుంబానికి రూ.10 లక్షల నష్ట పరిహారం అందజేస్తామని పరిశ్రమ యాజమాన్యం హామీ ఇచ్చింది.

మూసీలో గల్లంతై ఒకరి మృతి?


అబ్దుల్ రజాక్

భూదాన్‌పోచంపల్లి, న్యూస్‌టుడే: యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలం పిలాయిపల్లిలో బుధవారం ఉదయం మూసీ నది ప్రవాహంలో కొట్టుకుపోయిన వ్యక్తి అబ్దుల్ రజాక్ తనదీ (45) మృతి చెంది ఉంటారని ఎస్సై రాఘవేందర్‌గౌడ్ అనుమానం వ్యక్తం చేశారు. గురువారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని కొల్లాపూర్ జిల్లాలోని ఇచ్చల్ కరంజి గ్రామానికి చెందిన అబ్దుల్ రజాక్ తనదీ (45) హయత్‌నగర్ మండలం వామన్ టెక్స్ ప్రింట్ పరిశ్రమలో డైయింగ్ విభాగంలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నారు. మేడ్చల్ మండలం ఘట్‌కేసర్ మండలం ఎన్ఎఫ్‌సీ నగర్‌లోని కాలనీలో గదిని అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నారు. రోజూ ద్విచక్రవాహనంపై మూసీ నది మీదుగా పరిశ్రమలో విధుల నిర్వహణకు రావాల్సి ఉంటుంది. బుధవారం ద్విచక్రవాహనంపై వస్తుండగా పిలాయిపల్లి వద్ద మూసీనది ఉద్ధృతిలో ద్విచక్రవాహనంతో పాటు అతను ప్రవాహంలో కొట్టుకు పోయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అప్పటి నుంచి ఆ వ్యక్తి చరవాణి పనిచేయడం లేదు. రజాక్ ఆచూకీ ఇంతవరకు లభించకపోవడంతో అతను మృతిచెందినట్లుగా భావిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ప్రత్యక్ష సాక్షి, మృతుడి సోదరుడు చెప్పిన ఆనవాలు సరిపోవడంతో నదిలో కొట్టుకు పోయిన వ్యక్తి రజాక్‌గా అతడి సోదరుడు అహ్మద్ రహమాన్ తనదీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దేశంలో దక్షిణ మధ్య రైల్వేనే అగ్రస్థానం: జీఎం



కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ భావోద్వేగానికి గురైన జీఎం వినోద్‌కుమార్

సికింద్రాబాద్: భారతీయ రైల్వేలో ఉన్న అన్ని జోన్లలో దక్షిణమధ్యరైల్వే జోన్ అగ్రగామిలో ఉందని జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్‌యాదవ్ అన్నారు. గురువారం సాయంత్రం రైల్‌నిలయంలోని ఆవరణలో రైల్వే మజ్దూర్‌యూనియన్ 47వ వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన జీఎం మాట్లాడుతూ సరుకు రవాణా, ప్రయాణికుల రైళ్ల సమయపాలనలో దేశంలోని అన్ని రైల్వేజోన్లలో దక్షిణమధ్యరైల్వే పాత్ర ప్రాధాన్యమైందనీ, అందుకు కారకులైన కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంలోనే కార్మికులకు ఏంచేసినా తక్కువేనంటూ ప్రసంగంలో ఆయన ఉద్వేగానికి గురయ్యారు. తాను వెళ్లేలోగా కార్మికులందరికీ ఏదో ఒక మంచిచేసి వెళ్తానన్నారు. ఏఐఆర్ఎఫ్ ప్రధాన కార్యదర్శి శివగోపాల్‌మిశ్రా మాట్లాడుతూ ప్రధాన ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ కేంద్రప్రభుత్వం ప్రైవేటుపరం చేయడానికి నిర్ణయించుకుందనీ, ఎయిర్ ఇండియాను అమ్మకానికి పెట్టారనీ, రైల్వేను కూడా చేసేందుకు ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో మజ్దూర్‌యూనియన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ శంకర్‌రావు, ఎన్వీ రమణారెడ్డి, శ్రీనివాస్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పన్నులు వసూలు చేస్తారు.. రహదారులు బాగుండవు..! సరిపడా టిక్కెట్ డబ్బులు తీసుకుంటారు.. ప్రయాణం సౌకర్యవంతంగా ఉండదు. కరెంటు బిల్లులు, వాటర్ బిల్లులు బరాబర్ కడతాం.. స్వచ్ఛమైన తాగునీరందదు.. వీధి దీపాలు వెలగవు.. ఇలా ప్రజలకందే సేవలకొచ్చేసరికి నాణ్యత, కనీస ప్రమాణాలుండవు.. వసూళ్ల దగ్గర మాత్రం లెక్క తప్పడం లేదనడానికి ఎవరికి వారు.. ఎక్కడికక్కడ చేస్తున్న వసూళ్లే నిదర్శనం. ఇదే దందా. ఇప్పుడు రైల్వే స్టేషన్లలోనూ.. బస్సు స్టేషన్లలోనూ పార్కింగ్ దందా కొనసాగుతోంది.



సౌకర్యాలు ఎలా ఉన్నా

జీఎస్టీ బాదుడే!

- రైల్వే పార్కింగుల్లో అధికారికంగా వసూళ్లు
- ఆర్టీసీ బస్టాండుల్లో అనధికార కుమ్మక్కు

ఈనాడు - హైదరాబాద్

జీఎస్టీ బిల్లు అమలులోకి వచ్చిందో లేదో.. క్షణాల్లో అమలులోకి వచ్చేసింది. రైల్వే పార్కింగ్‌లో అధికారికంగా వసూలు చేస్తుంటే బస్సు స్టేషన్లలో అనధికారికంగా వాహనదారులను బాదేస్తున్నారు. జీఎస్టీ పేరిట వసూళ్ల దండుకోవడమేమిటని వాహనదారులు నిలదీస్తున్నారు.

జంటనగరాలకు ప్రధాన ప్రయాణ ప్రాంగణాలు.. సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ రైల్వేస్టేషన్లతో పాటు ఎంజీబీఎస్, జేబీఎస్ బస్సుస్టేషన్లు. వీటి ద్వారా ప్రతిరోజు 5లక్షలమంది రాకపోకలు సాగిస్తారు. కనీసం 1.50లక్షల నుంచి 2లక్షల మంది వరకు ఈ ప్రధాన ప్రాంగణాల్లో వాహనాలను పార్కింగ్ చేస్తుంటారు. రైల్వే, ఆర్టీసీవారు ఈ పార్కింగ్ బాధ్యతలను నెత్తినేసుకోకుండా.. టెండర్లు వేసి.. భారీగా ఎవరు చెల్లిస్తారో వాళ్లకు అప్పజెబుతారు. ఇలా పార్కింగ్‌ను దక్కించుకున్నవారు ఇక వసూళ్లకు దిగుతారు. లెక్క తేడా లేకుండా ముక్కు పిండి వసూలుచేస్తారు. రైల్వే స్టేషన్లో అన్నీ అధికారికంగా చేస్తుంటే ఎంజీబీఎస్‌లో, జేబీఎస్‌లో అనధికార దందాకు దిగుతున్నారు. ఈ రెండు బస్సుస్టేషన్లలోనూ పార్కింగ్ ఛార్జీలకు అదనంగా 18శాతం జీఎస్టీ పన్నును అనధికారికంగా వసూలుచేసేస్తున్నారు.

అధికారుల సాక్షిగా అనధికారిక వసూళ్లు..

ఎంజీబీఎస్..(మహాత్మాగాంధీ బస్సు స్టేషన్)లో మూడు ద్విచక్రవాహనాల పార్కింగ్‌లున్నాయి. నగరంనుంచి 1.50లక్షల మంది ప్రయాణికులు ప్రతి రోజు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రతిరోజు దాదాపు 60వేల మంది ఇక్కడ వాహనాలను పార్కుచేస్తారు. పేరుకు అక్కడ పార్కింగ్ ఫీజుల బోర్డులుంటాయి. మొదటి 3గంటలకు రూ.5 చెల్లించాల్సి ఉంటుంది. తర్వాత 15గంటలకు రూ.10 చెల్లించాలి. 24 గంటలకు రూ.20మాత్రమే అని ఉంటుంది. ఎక్కువ తీసుకుంటే ఫిర్యాదు చేయడానికి నంబర్లు కూడా ఉంటాయి. బోర్డులున్నా.. ఫిర్యాదు చేయడానికి నంబర్లున్నా..అవేవీ అక్కరకు రావు. ఎప్పుడూ అదనపు ఛార్జీలే వసూలుచేస్తారు. ఇప్పుడు జీఎస్టీ పన్ను అంటూ మరింత బాదుడుకు తెగపడుతున్నారు.



SVVS PARKING
Sc Railway C Gate

Token No : SPI 352103
Vehicle No : 3061
Date and Time : 09-08-2017 2:06:10 PM

Minimun Charges Rs.10 for first 1 hour,for every subsequent hour (or) Minute rs.10.
GST is Exclusive of Tarrif
GST NO : 36AIMPK6778R1Z1
C Scooter Parking at Sec-bad Ry Station.
Contractor : K Padmaja.

రైల్వేస్టేషన్‌లో జీఎస్టీ వివరాలతో పార్కింగ్ రసీదు

రైల్వే స్టేషన్‌లో అధికారికంగా..

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో ముందు భాగంలో మూడు ద్విచక్రవాహన పార్కింగులు, ఒక కార్ల పార్కింగ్ ఉన్నాయి. వెనుకవైపు ఒక ద్విచక్ర వాహన పార్కింగ్‌తో పాటు కారు పార్కింగ్ ఉంది. ఇక్కడ ద్విచక్రవాహనం పార్కు చేసినందుకు మొదటి రెండు గంటలకు రూ.10 వసూలుచేయాలి. ఆపై ప్రతిగంటకు అదనంగా రూ.5 వేస్తారు. నెలకు రూ.700, అదే 24గంటల సమయానికి రూ.120 చెల్లించాలి. జీఎస్టీ వచ్చిన తర్వాత ఈ ధరలన్నీ మారిపోయాయి. ప్రతి చెల్లింపులోనూ జీఎస్టీ పన్ను 18శాతం అదనంగా చెల్లించాల్సి ఉంటోంది. తమకు జీఎస్టీ నంబరు కూడా వచ్చిందని మరీ అదనంగా చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. తమవద్ద కూడా ద.మ. రైల్వే జీఎస్టీ వసూలుచేస్తోందని.. అధికారికంగా లేఖ కూడా ఇచ్చిందని చెబుతున్నారు.

ఎందుకిలా అదనపు బాదుడు..

ఎంజీబీఎస్, జేబీఎస్‌లలో అదనపు బాదుడు ఎందుకంటే.. అక్కడ కాంట్రాక్టు దక్కించికున్న వారు చెప్పే కారణాలు.. అధికారుల అండదండలున్నాయనేట్టు గోచరిస్తాయి. రైల్వే స్టేషన్లతో పోల్చితే అందులో సగం కూడా ఇక్కడ ఫీజులు లేవని వాపోతున్నారు. జీఎస్టీ నంబరు తమకు రాకపోయినా.. ఆర్టీసీ వాళ్లకు చెల్లిస్తున్నప్పుడు వాళ్లు తమ వద్దనుంచి 18శాతం జీఎస్టీ వసూలు చేస్తున్నారని చెబుతున్నారు. మరి మేమెందుకు వసూలు చేయకూడదు.. అని నిలదీస్తున్నారు.

'జీఎస్టీ వసూలు చేయడానికి లేదు..'

ఎంజీబీఎస్‌లో జీఎస్టీ వసూలు చేస్తున్నట్టు మా దృష్టికి రాగానే చర్యలు తీసుకున్నాం.. వారినుంచి అపరాధరుసుం కూడా వసూలు చేశామని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ఇప్పుడు ఎవరూ జీఎస్టీ పేరిట అదనంగా వసూలు చేయడంలేదు.. పార్కింగ్ స్థలంలో అధికారికంగా చెల్లించాల్సిన పార్కింగ్ ఫీజులు నిర్ణయించాం. బోర్డులు పెట్టి చేయడానికి లేదని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. అలా ఎవరైనా అధికంగా వసూలుచేస్తే ఫిర్యాదు చేయాలని అక్కడే ఫోను నంబర్లు కూడా పెట్టాం. వెంటనే మా సెక్యూరిటీ సిబ్బంది అధికారులు స్పందిస్తారు.. అని చెబుతున్నారు.

విద్యుత్తు మీటర్ సీల్ తొలగింపు.. ఒకరి అరెస్టు

ఈనాడు, హైదరాబాద్: విద్యుత్తు చౌర్యం కేసులో నాంపల్లికి చెందిన మహ్మద్ ఖుద్రతుల్లాను విద్యుత్తు నిఘా విభాగం గురువారం అరెస్టు చేసింది. టీఎస్ఎస్పీడీసీఎల్ విజిలెన్స్, ఏపీటీఎస్-2 సెంట్రల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.నాగభూషణం కథనం ప్రకారం.. నాంపల్లికి చెందిన ఖుద్రతుల్లా అలియాస్ మహ్మద్ ఖుద్రతుల్లా హుస్సేన్(60) గతంలో విద్యుత్తు చౌర్యానికి పాల్పడటంతో మొదటి నేరంగా జరిమానా విధించి వదిలేశారు. ఇటీవల డిస్కం డీపీఈ సెంట్రల్ బృందం తనిఖీలు చేయగా మీటర్ సీల్ తొలగించి విద్యుత్తు అక్రమంగా వాడుతున్నట్లు గుర్తించారు. దీంతో ఆయనపై రెండో నేరంగా కేసు నమోదు చేశారు. విద్యుత్తు చట్టం 2003 ప్రకారం రెండోసారి విద్యుత్తుచౌర్యంలో పట్టుబడితే అరెస్ట్ చేస్తారు. ఆ మేరకు నిందితుడిని అరెస్ట్ చేసి అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా రిమాండ్‌కు ఆదేశించారు.

విద్యాసంస్థల్లో విద్యార్థుల మరణాలపై హెచ్చార్సీలో ఫిర్యాదు

విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, రాచకొండ కమిషనర్లకు నోటీసులు

నారాయణగూడ, న్యూస్‌టుడే: కార్పొరేట్ కళాశాలల్లో విద్యార్థుల మరణాలపై బాలల హక్కులసంఘం గురువారం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు దాఖలుచేసింది. కేసు విచారణకు స్వీకరించిన కమిషన్ అక్టోబరు 26లోపు సంబంధిత సంఘటనలపై సమగ్ర విచారణ జరిపించి తగిన నివేదికను సమర్పించాలని తెలంగాణ విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, రాచకొండ పోలీసు కమిషనర్‌కు నోటీసులు జారీచేసింది. కార్పొరేట్ విద్యా సంస్థల్లో చదువుతున్న ఎంతో మంది విద్యార్థులు ఒత్తిళ్లను తాళలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఫిర్యాదు దాఖలు చేసిన సంఘం అధ్యక్షుడు అచ్యుతరావు కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. రెండురోజుల కిందట హయాత్‌నగర్‌లోని నారాయణ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న శ్రావ్య(16) ఆత్మహత్య ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. శ్రావ్య ఆత్మహత్యను కేవలం 174 సెక్షన్ కింద నమోదుచేసి రాచకొండ పోలీసులు చేతులు దులిపేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఆత్మహత్యకు ప్రధాన కారణం కళాశాల ప్రిన్సిపల్ వేధింపులే అన్నారు. కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్‌పై ఐపీసీ 324, జేజేయాక్ట్ ఆఫ్ 75 ప్రకారం కేసులు నమోదుచేసేలా రాచకొండ పోలీసులను ఆదేశించాలని, బాధిత కుటుంబానికి న్యాయంచేయాలని కోరారు. కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలకు కళ్లెం వేయాలని ఆయన విన్నవించారు.

మినపపప్పులో చచ్చిన ఎలుక ఘటనలో..

గ్రేటర్ అధికారుల విచారణ

మాదాపూర్ న్యూస్‌టుడే: ఆన్‌లైన్ సూపర్ మార్కెట్ బిగ్‌బాస్కెట్‌లో ఆర్డర్ చేసిన మినపపప్పులో చచ్చిన ఎలుక వచ్చిన వ్యవహారంలో గ్రేటర్ అధికారులు విచారణ చేపట్టారు. ఈ కేసును గురువారం మాదాపూర్ పోలీసులు జీహెచ్ఎంసీ అధికారులకు అప్పగించారు. చందానగర్ సర్కిల్ ఏఎంఓహెచ్ డాక్టర్ రవికుమార్‌కు చచ్చిన ఎలుకతో కూడిన మినపప్పు ప్యాకెట్‌ను మాదాపూర్ ఎస్సై చంద్రశేఖర్ అందించారు. అనంతరం జీహెచ్ఎంసీ అధికారులు సదరు మినపప్పు శాంపిల్‌ను సేకరించి పరీక్షలకు పంపనున్నట్లు తెలిపారు. దీనిపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని రవికుమార్ తెలిపారు.



డాక్టర్ రవికుమార్‌కు మినపప్పు ప్యాకెట్‌ను అందజేస్తున్న ఎస్సై చంద్రశేఖర్

హోటల్ యాజమాన్యానికి నోటీసులు

సిల్ట్ ఛాంబర్లను పక్కాగా నిర్మించాలని సూచన

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: జలమండలి ఉన్నతాధికారులు బంజారాహిల్స్‌లో గురువారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఓ హోటల్ నిర్వాకాన్ని గుర్తించి తీరు మార్చుకోవాల్సిందిగా హెచ్చరించి నోటీసులు అందజేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్డు నం.1, 3 కలిసే ప్రాంతంలో ఉన్న నాగార్జున సర్కిల్ ప్రదేశంలో తరచూ డ్రైనేజీ మ్యాన్‌హోళ్ల నుంచి మురుగునీరు వెల్లువెత్తుతోంది. దుర్వాసనతో పాటు ఇటు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. గురువారం జలమండలి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఆజ్మీర కృష్ణ, జనరల్ మేనేజర్ ప్రభు, బంజారాహిల్స్ జలమండలి మేనేజర్ సరిత, సిబ్బందితో కలిసి ఆ ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రోడ్డు నం.3లోని చట్నీస్ హోటల్‌కు చెందిన సెల్లార్‌ను పరిశీలించారు. వృధా జలాలు, వర్షం నీరు సీవరేజీ పైపులైనులోకి వదులుతున్న విషయాన్ని గుర్తించి హోటల్‌కు నోటీసులు అందజేశారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు హోటల్ యాజమాన్యం, వారం రోజులు గడువు అడిగారనీ, పరిస్థితి గమనించి తదుపరి చర్యలు తీసుకుంటామని జలమండలి జనరల్ మేనేజర్ ప్రభు తెలిపారు.




చట్నీస్ హోటల్‌కు చెందిన సిల్ట్ ఛాంబర్‌ను తనిఖీ చేస్తున్న జలమండలి అధికారులు

రచనల ముద్రణకు రూ.8.50లక్షల ఆర్థిక సహాయం

నారాయణగూడ, న్యూస్‌టుడే: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2017-18 ఆర్థిక సంవత్సరానికిగాను తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో రచనలు చేసిన 78మంది రచయితలకు గ్రంథముద్రణ ఆర్థికసహాయ పథకం కింద రూ.8.50లక్షలను ప్రకటించింది. ప్రేటా విశ్వవిద్యాలయం విస్తరణ సేవా విభాగంనుంచి రచయితలకు ఆర్థిక సహాయం అందజేస్తోంది. ఈ ఏడాదికిగాను హైదరాబాద్ నుంచి 25మందికి, రంగారెడ్డిలో 7, మెదక్ 8, కరీంనగర్ 3, నిజామాబాద్ 3, ఆదిలాబాద్ 7, వరంగల్ 10, ఖమ్మం 3, నల్గొండ 6, మహబూబ్‌నగర్ నుంచి ఆరుగురికి ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వర్సిటీ ప్రకటించింది. పూర్తి వివరాలకు రచయితలు 040-23231003 ఫోన్ నెంబరులో సంప్రదించాలని రిజిస్ట్రార్ ఆచార్య వి.సత్తిరెడ్డి పేర్కొన్నారు.

ఉస్మానియాలో జూనియర్ వైద్యుల ఆందోళన

బేగంబజార్, న్యూస్‌టుడే: ఉస్మానియా ఆసుపత్రిలో జూనియర్ వైద్యులు వరుసగా రెండోరోజూ విధులను బహిష్కరించి ఆందోళన చేపట్టారు. గురువారం అత్యవసర వైద్యసేవలు మినహా సాధారణ వైద్యసేవలను బహిష్కరించారు. పాతభవనంలోని సూపరింటెండెంట్ కార్యాలయం సమీపంలోని డోమ్‌గేటు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జూనియర్ వైద్యుల సంఘం ప్రతినిధులు వైద్యులు శ్రీనివాస్, దివ్య, అవినాష్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పేద రోగులకు అవసరమైన మందులు, యాంటి బయాటిక్స్, పెయిన్‌కిల్లర్ మందులను అందుబాటులో ఉంచాలన్నారు. అత్యవసరమైన వైద్య పరికరాలను వెంటనే సమకూర్చాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో పరిపాలనా విభాగం అధికారుల నిర్లక్ష్యంతో వార్డుల్లో పేద రోగులకు చికిత్సలు చేసే జూనియర్ వైద్యులపై రోగుల బంధువులు దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఏడు కీలకమైన అత్యవసర చికిత్సా విభాగాల్లో ఎస్పీఎఫ్ పోలీసుల భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.



ఆందోళన చేస్తున్న జూనియర్ వైద్యులు





శ్రీరామజనసాగరం

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 46 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో చేపడుతున్న శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకానికి గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం పోచంపాడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నల్గొండ, ఖమ్మం, నిజామాబాద్ తదితర జిల్లాల నుంచి రైతులు, తెరాస శ్రేణులు భారీగా తరలివచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టు ఆవశ్యకత గురించి వివరించారు. మేడిగడ్డ నుంచి రోజుకు రెండు టీఎంసీల నీరు ఎత్తిపోసి ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేసితీరుతామని పేర్కొన్నారు.

– ఈనాడు, నిజామాబాద్





జాతీయ రహదారిపై నిలిచిన వాహనాలు : ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శన











సభా ప్రాంగణంలో మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, పోచారం శ్రీనివాసరెడ్డి, నాయిని నరసింహారెడ్డి, ఈటల రాజేందర్, కరీంనగర్ ఎంపీ వినోద్



వరద కాలువ వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సీఎం కేసీఆర్, మంత్రి కడియం శ్రీహరి తదితరులు



పునరుజ్జీవ పథకం పైలాన్ ఇదే



వేదికపై వేములవాడ ఎమ్మెల్యే రమేష్, మంత్రి పద్మారావు, రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్



కరీంనగర్ ఎమ్మెల్యే కమలాకర్, ఎమ్మెల్సీ నారదసు లక్ష్మణ్‌రావు



వేదికపై ఎంపీ కవిత సెల్ఫీ



అభివాదం చేస్తున్న కార్యకర్తలు